




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 28-4-2025 పేజీలు: 12




# 'వీధి దీపాల'లో రూ.12 కోట్లు గోల్‌మాల్!

- అప్పుడు వెలగని వీధి దీపాలు.. ఇప్పుడు ఎలా వెలిగాయి?
- డీఆర్సీ లో చర్చకు వస్తే గాని లైట్లు వెలగవా?
- కోట్లు గోల్‌మాల్ అయినా బాధ్యులపై చర్యలు ఉండవా?

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

పేరుకు మహానగరమే అయినా ఈ నగరంలో రాత్రిపూట ఏ ప్రాంతంలోనూ లైట్లు వెలగవు. అడిగే వారు లేరని అధికారులు కూడా ఈ సమస్యను తొక్కిపెట్టేశారు. రోడ్లమీద తిరిగే అధికారులకు కూడా లైట్లు వెలగడం లేదన్న విషయం గత ఆరు నెలలుగా వారి దృష్టికి రాకపోవటం అత్యంత దురదృష్టకరం. వీధి దీపాలు తమ తమ ప్రాంతాలలో వెలగడం లేదని ప్రజాప్రతినిధులు గగ్గోలు పెడుతున్నా, సామాన్య ప్రజానీకం ఇబ్బంది పడుతున్నా, జీవీఎంసీ అధికారులకు చీమకుట్టినట్టైనా లేదు. విశాఖలో వీధి దీపాల విషయంలో చీకటి ఒప్పందాలు జరిగాయని...ఇవి లక్షల్లో కాదు.. కోట్ల రూపాయల్లో ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి మండలి (డిఆర్‌సి )సమావేశంలో వీధి దీపాలు వెలగడం లేదన్న అంశాన్ని బహిర్గతం చేయడంతో జిల్లా కలెక్టర్ కూడా అవాక్కయ్యారు. ఈ సమావేశం తర్వాత ఎవరు ఎక్కడి నుంచి ఆదేశాలు జారీ చేశారో తెలియదు కానీ ఈ సమావేశం జరిగిన కొద్ది గంటలకే నగరంలోని వీధి దీపాలన్నీ దేదీప్యమానంగా వెలిగిపోయాయి. ఇది ఎలా సాధ్యమైంది? నెలల తరబడి వెలగని దీపాలు డి.ఆర్. సి. సమావేశం జరిగిన ఆరు గంటల్లోనే ఎలా వెలిగాయి? వీధి దీపాలు వెలగకపోవడానికి బాధ్యులు ఎవరన్నది జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా గుర్తించాల్సిన అవసరం ఉంది.అసలు ఈ దీపాల వెనక ఉన్న స్కామ్ తెలిస్తే అందరూ ఆశ్చర్యపోతారు విశాఖ నగరంలో 1.18 లక్షల ఎస్ఈడీ వీధి లైట్లు ఉన్నాయి ఇందులో 50 శాతం కూడా పనిచేయని పరిస్థితి నెలకొంది. ఈ వీధి దీపాలు నిర్వహణ బాధ్యత కలిగిన అధికారులు ఎందుకు ఇన్నాళ్లు అలసత్వం వహించారు? అన్నది ప్రధాన ప్రశ్న. వీధి దీపాలు వెలగటం లేదని తెలుసుకుని, జీవీఎంసీ అధికారులు సంబంధిత ఏజెన్సీకి కేవలం నోటీసులిచ్చి చేతులు దులుపు కొన్నారు. అధికారులు ఏటా రూ.12 కోట్లు ప్రజా ధనాన్ని పంచుకు తిన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖను అంధకారం వెక్కిరిస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో వీధి దీపాలకు గ్రహణం పట్టుకుంది. ప్రతి ఏటా రూ.కోట్లలో ప్రజాధనం వృథా అవుతున్నా.. సగం నగరం చీకట్లో మగ్గిపోతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్న విశాఖ.. ఇపుడు సిటీ ఆఫ్ డార్క్ గా మారిపోతోంది. చీకటి పడితే చాలు.. చీకట్లు అలుముకుంటున్నాయి. రహదారులు మృత్యుకుహరాలుగా మారిపోతున్నాయి. నగరంలో అట్టహాసంగా ఏర్పాటు చేసిన ఎస్ఈడీ లైట్లు దిష్టిబొమ్మల్లా మిగిలిపోతున్నాయి. (తరువాయి 2వ పేజీలో)



# 18 ఏళ్ల కల.. నెరవేరిన వేళ

### 2007లో చేజారిన మేయర్ పీఠం

### ఇన్నాళ్లకు దక్కిన వైనం

### పీలా శ్రీనుకే 'మేయర్ దండం'

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

'రాజకీయాల్లో హత్యలు ఉండవు...'అన్ని ఆత్మహత్యలే అన్న పొలిటికల్ కొటేషన్ 18 ఏళ్ల కిందట చంద్రబాబు నాయుడు తీసుకున్న ఒక నిర్ణయానికి సరిగ్గా సరిపోతుంది. సరిగ్గా 18 ఏళ్ల కిందట చంద్రబాబు తీసుకున్న 'వన్ సైడ్ డెసిషన్' కారణంగా అప్పటినుంచి ఇప్పటివరకు తెలుగుదేశం కార్పొరేటర్లు ప్రతిపక్షానికే పరిమితం కావలసి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలను తమ హస్తగతం చేసుకుంటూ వస్తూ రాష్ట్రంలోని తొలి గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థను కూడా తమ ఖాతాలోకి వేసుకుంది. మేయర్, డిప్యూటీ మేయర్ లపై అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకుని మరికొద్ది గంటల్లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోబోతోంది 'కూటమి'. అయితే ఈ మేయర్ పీఠానికి తెలుగుదేశం పార్టీ ఇంతకాలం ఎందుకు దూరమైందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### 18 ఏళ్ల కిందట ఏం జరిగిందంటే

2005వ సంవత్సరంలో విశాఖ నగరపాలక సంస్థకు గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ హోదా కల్పిస్తూ అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత రెండేళ్లకు కానీ జీవీఎంసీ కి ఎన్నికలు జరగలేదు. ఎట్టకేలకు 2007 ఫిబ్రవరి నెలలో జీవీఎంసీకి ఎన్నికలు జరిగాయి. అప్పటి జీవీఎంసీ పరిధిలోని 72 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్రంలో ఆనాడు ప్రతిపక్ష పార్టీలో ఉన్న తెలుగుదేశం పార్టీకి 33 సీట్లు దక్కాయి. కాంగ్రెస్ పార్టీకి 27, ఇండిపెండెంట్ లకు తొమ్మిది, ఉభయ కమ్యూనిస్టు (తరువాయి 2వ పేజీలో)

# విశాఖ మేయర్ ఎన్నిక లాంఛనమే!



- పీలా శ్రీనుకు బీఫారం అందజేసిన టీడీపీ
- 56మంది ఓటేస్తే చాలు
- ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్న జేసీ అశోక్

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖ మేయర్ ఎన్నిక ఈ నెల 28న లాంఛనమే కానుంది. సోమ వారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో జరగనున్న ఎన్నికకు ఇప్పటికే 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనుకు టీడీపీ బీఫారం అందజేసింది. జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌ను ఇప్పటికే ఎన్నికల అధికారిగా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో పీలా శ్రీనును మేయర్గా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కూటమి పార్టీలు ఇప్పటికే నిర్ణయించాయి. సోమవారం ఉదయం పీలా శ్రీను నామినేషన్ (తరువాయి 2వ పేజీలో)

### పాకిస్తాన్ కేంద్రంగా లోన్ యాప్

# విశాఖలో రూ.200 కోట్ల ఆర్థిక నేరాలకు పాల్పడిన ముఠా




- మొత్తం 10 మంది ముఠా సభ్యుల అరెస్టు
- అప్రమత్తంగా ఉండాలన్న సీపీ శంఖబ్రత బాగ్చి

విశాఖపట్నం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్ : లోన్ యాప్‌ల ద్వారా ఆర్థిక నేరాలకి పాల్పడుతోన్న ముఠా గుట్టును విశాఖపట్నం నగర పోలీసులు రట్టు చేశారు. ఆదివారం నగర పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి పలు కీలక విషయాలను వివరించారు. అందుకు సంబంధించి ఇన్వెస్టమెంట్ ఫ్రాడ్ కేసులో ప్రధాన నిందితుడుతో సహా 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే రూ.60 లక్షల విలువైన క్రిప్టో కరెన్సీని పోలీసులు సీజ్ చేశారు. రూ.2 వేలు లోన్ యాప్‌లో అప్పు తీసుకున్న నరేంద్రను వేధించిన కేసులో పురోగతి సాధించినట్లు ఆయన తెలిపారు. నరేంద్ర భార్య ఫోటోలను మార్ఫింగ్ చేసి సైబర్ నేరగాళ్లు బంధువులకు పంపారన్నారు. ఆ అవమాన భారంతో పెళ్లయిన 40 రోజులకు నరేంద్ర ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. ఈ లోన్ యాప్‌ను ఈ ముఠా.. పాకిస్థాన్ కేంద్రంగా నడుపుతోనట్లు గుర్తించామని తెలిపారు. దీని ద్వారా దాదాపు రూ.200 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని చెప్పారు. సుమారు భారత్ నుంచి 9 వేల మంది బాధితులు (తరువాయి 2వ పేజీలో)

## ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసిన గౌరీ నాయుడు



**లక్కవరపుకోట, క్రైమ్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్** పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, పర్యావరణం అటవీ, సైన్స్ & టెక్నాలజీ శాఖల మంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలపై పవన్ కల్యాణ్ తో చర్చించారు. డిగ్రీ కళాశాలలో విద్య బోధిస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గౌరీ నాయుడు పవన్ కల్యాణ్ ని కోరారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాలు విషయంలో అతిథి అధ్యాపకులు చాలా తక్కువ స్థాయిలో వేతనాలు పొందుతున్నారని తెలిపారు. గంటలు చొప్పున కాకుండా నెలవారిగా ప్రభుత్వం కన్సాలిడేటెడ్ జీతం ఇచ్చే విధంగా, రెగ్యులర్ అధ్యాపకుల బదిలీలు జరిగినప్పుడు పోస్ట్ ఖాళీగా ఉన్న డిగ్రీ కళాశాలకు అతిథి అధ్యాపకులను బదిలీ చేసేలా కూటమి ప్రభుత్వం తరఫున సహకారాన్ని అందించాలని తెలియజేస్తూ గౌరినాయుడు వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం ఉగాది సందర్భంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో కలిసినప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని పవన్ కళ్యాణ్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గౌరీ నాయుడు గుర్తు చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని, విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు గౌరీ నాయుడు తెలిపారు. కోనసీమ జిల్లా రచయితల సంఘం ద్వారా యువ సాహితీ పురస్కారం అందుకున్న గౌరీ నాయుడునీ పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో గౌరీ నాయుడు మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ,పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ, పవన్ కళ్యాణ్ పొలిటికల్ సెక్రటరీ పిడుగు హరిప్రసాద్, పిఠాపురం తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ.ఎస్.ఎన్.వర్మ, పాడా డైరెక్టర్ చైత్ర వర్షిణి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు, పిఠాపురం టౌన్ జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, సీతా రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 27, (మేజర్ న్యూస్):** రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ.కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయ నగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలో ఉన్న శాఖా గ్రంథాలయంలో నేటి నుంచి మే నెల ఆరు వరకు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరమును నిర్వహించడం జరుగుతోందని శాఖ గ్రంథా లయము నిర్వాహకురాలు డి. సుకన్య తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈనెల 28వ తేదీ నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష , ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి లోపు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ శిబిరానికి వస్తే మంచి పుస్తకాలతో పాటు, పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందిస్తామని అన్నారు. ఈ మేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

## రూ.12 కోట్లు గోల్‌మాల్!

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా సుమారు 60 వేల విద్యుద్దీపాలు మూలకు చేరిపోయాయి. 48 గంటల్లో వాటిని మార్చాల్సి ఉన్నప్పటికీ.. అధికారుల చేతకానితనం.. కాంట్రాక్టర్లకు వరంగా మారిపోయింది. 2014లో హుదూద్ తుఫాన్ తరువాత నగరంలో ఎ ఎస్ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. అధికారులను ఆదేశించారు. దీంతో జీవీఎంసీ అధికారులు నగరంలో 1.18 లక్షల ఎల్ఈడి వీధి లైట్లు ఏర్పాటుతో పాటు నిర్వహణకు ఢిల్లీకి చెందిన ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీస్ లిమిటెడ్ (ఈ ఈఎస్ఎల్) ఏజెన్సీలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏడేళ్ల పాటు లైట్ల నిర్వహణకు గాను రూ.65 కోట్లు చెల్లించేందుకు జీవీఎంసీ అధికారులు అంగీకరించారు. ఈ ఒప్పందంలో భాగంగా వీధి దీపం వెలగకపోతే.. 48 గంటల్లో దాన్ని మార్చాల్సి ఉంటుంది.ఆలస్యమైతే రోజుకు ఒక్కో లైటుకు రూ.50 చొప్పున జీవీఎంసీకి కాంట్రాక్ట్ సంస్థ చెల్లించాలని ఒప్పందంలో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు సమయంలో వీధి లైట్ల కాంతి సరిపోవడం లేదని ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి తీవ్రంగా విమర్శలు ఎదుర్కోవాల్సింది జీవీఎంసీ. అయినప్పటికీ అధికారులు వాటిని పట్టించుకోకుండా నగరంలో 1.18 లక్షల అయినప్పటికీ కొంతకాలం అదే ఏజెన్సీకి అప్పగించారు. అయితే నగరంలో సగం లైట్లు కూడా వెలగకపోవడం, ఏజెన్సీ కూడా వాటి మరమ్మతులు, చేయడంలో విఫలమవడంతో సదరు సంస్థను తప్పించి జీవీఎంసీయే స్వయంగా వీధి దీపాల నిర్వహణ బా ధ్యతలు చేపట్టింది. అయితే 2023లో మళ్లీ వీధి లైట్లు నిర్వహణకు జీవీఎంసీ ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లు, ఆహ్వానించింది. ఇందులో ఏడేళ్ల పాటు నిర్వహణకు ఎన్ బీఎం ఏజెన్సీతో ఒప్పందం చేసుకుంది, దీని ప్రకారం ప్రతీ ఏటా రూ.12 కోట్లు చెల్లిస్తూ వస్తోంది. కానీ ప్రస్తుతం నగరంలో 58 వేల వీధి దీపాలు వెలగడం లేదు. 48 గంటల్లో వాటిని మార్పుచేయాల్సి ఉన్నప్ప టికీ.. ఈ ఏజెన్సీ కూడా మరమ్మతులు చేయడంలో విఫలమవుతోంది. వార్డులో వీధి దీపాలు వెలగకపోవడంతో చీకట్లు అలుము కుంటున్నాయని, కొత్త లైట్లు వేయాలని ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు.. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినప్పటికీ అవి అరణ్యరోదనగానే మిగిలిపో తున్నాయి. వార్డుల్లో వీధీ లైట్లు లేకపోవడంతో అంధకారంలో ప్రజలు జీవనం సాగిస్తున్నారని కార్పొరేటర్లు ప్రతి కౌన్సిల్ సమావేశంలోను మండి పడుతూనే ఉన్నారు. అయినప్పటికీ.. పరిస్థితిలో మార్పు రావడం లేదు. కాంట్రాక్ట్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని అధికారులకు చెబుతున్నప్పటికీ.. కాంట్రాక్ట్ ఏజెన్సీపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమవుతున్నారు. వీధి లైట్ల నిర్వహణ సక్రమంగా లేదని అధికారులు కాంట్రాక్ట్ సంస్థకు ఒకసారి నోటీసు ఇచ్చి వదిలేశారు. ఒప్పందం ప్రకారం 48 గంటల్లో వీధి లైట్లు మార్చని పక్షంలో ఏజెన్సీని తప్పించి బ్లాక్ లిస్టులో పెట్టాలని కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ.. అధికారులు మాత్రం సాంకేతిక, న్యాయపరమైన చిక్కులు వస్తాయని చెప్పి నిమ్మకుండిపోతున్నారు. అలాగే వీధి దీపాల నిర్వహణకు సంబంధించి గుత్తేదారు సంస్థ సుమారు 400 మంది కార్మికులను నియమించుకోవాల్సి ఉంది. కానీ కేవలం 140 మందిని నియమించి ప్రతీ ఏటా రూ.12 కోట్లు కాజేస్తోంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని నగరంలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## 18 ఏళ్ల కల..నెరవేరిన వేళ

పార్టీలకు కలిపి మూడు సీట్లు దక్కాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ సీట్లు లభించినప్పటికీ మేయర్ పీఠాన్ని చేజిక్కించుకునేందుకు తగిన బలం సరిపోలేదు. అయితే జీవీఎంసీలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా టిడిపికి గుర్తు లభించింది. మేయర్ పీఠం దక్కించుకోవాలంటే తెలుగుదేశం పార్టీకి ఇంకా 11 నుంచి 12 మంది కార్పొరేటర్ల బలం కావలసి ఉంది. తెలుగుదేశం పార్టీతో పొత్తులో ఉన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన మూడు ఓట్లు ఉన్నప్పటికీ మేయర్ సీటును దక్కించుకునే బలం లభించలేదు. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు నాయుడు పార్టీ సీనియర్ నాయకుడు దాడి వీరభద్రరావును సంప్రదించి, మేయర్ సీటు దక్కించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించమని ఆదేశించారు. వెంటనే ఆయన ప్రత్యర్థ పార్టీల కార్పొరేటర్లను సంప్రదించడం మొదలుపెట్టారు. ఇదే సమయంలో తిప్పల నాగిరెడ్డి కార్పొరేటర్ గా గెలిచి, తన దగ్గర ఉన్న 11 మంది కార్పొరేటర్ల మద్దతు టిడిపికి ఇవ్వడానికి ముందుకు వచ్చారు. దీనికి బదులుగా, తనకు మేయర్ పదవి ఇవ్వాలని, డిప్యూటీ మేయర్ల పదవులలో ఒకటి తమ పార్టీకి ఇవ్వాలని షరతు పెట్టారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా అందుకు ఆయన ససేమిరా అన్నారు. జీవీఎంసీ అధికార పీఠం దక్కకపోయినా, మెజార్టీ ప్రజలు తమకు అత్యధిక స్థానాలు ఇచ్చారని, అందువలన ఈ ఒప్పందం చేసుకోవద్దని సూచించారు. వచ్చే ఐదేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ జీవీఎంసీలో పొరపాట్లు చేసి, ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని, మన పార్టీ నేరుగా మేయర్ పీఠాన్ని దక్కించు కుంటుందన్న ధీమా చంద్రబాబు నాయకులకు నూరి పోశారు. ‘ బాస్’ ఆదేశాలు తమకు నచ్చక సీనియర్ నాయకులు సైతం మౌనం దాల్చారు.

### మరో తప్పిదం

2007లో తెలుగుదేశం పార్టీకి జీవీఎంసీ మేయర్ స్థానం దక్కకపోవటానికి మరో కారణం కూడా ఉంది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో బలం ఉందని భావించిన చంద్రబాబు నాయుడు, జీవీఎంసీలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు 12-13 సీట్లు ఇచ్చారు. ఇది ఆయన చేసిన ఘోర తప్పిదం. దానికి భారీ మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది. . ఉభయ కమ్యూనిస్టులు కలిసి కేవలం మూడు సీట్లు గెలుచుకున్నారు. కమ్యూనిస్టు పార్టీలకు అన్ని సీట్లు ఇవ్వద్దని టిడిపిలోని మోస్ట్ సీనియర్ లీడర్స్ చెప్పిన చంద్రబాబు వారి మాటలను పెడచెవిన పెట్టారు. ఇటువంటి తప్పిదాలు కారణంగా 2007లో తెలుగుదేశం పార్టీకి మేయర్ పదవి దక్కినట్టే దక్కి, చేజారి పోయింది. మళ్లీ 18 సంవత్సరాల తర్వాత కూటమి పార్టీలన్నీ కలిసి మేయర్ సీటును దక్కించుకున్నాయి. మేయర్ పదవిలో ఉన్న హరి వెంకట కుమారిని, డిప్యూటీ మేయర్ గా ఉన్న జియాని శ్రీధర్ ను అవిశ్వాస తీర్మానంతో పదవీచ్యుతులను చేశారు. కూటమి నాయకుడిగా పీలా శ్రీనును బరిలోకి దించారు. సోమవారం జరిగే మేయర్ ఎన్నిక లాంచనమే. ఈ ఎన్నికలో పీలా శీను ఏకగ్రీవంగా ఎన్నికై, అదే రోజు ప్రమాణస్వీకారం కూడా చేయనున్నారు.

### తక్కువ కాలంలో ప్రక్షాళన సాధ్యమా?

మేయర్ గా బాధ్యతలు తీసుకోబోతున్న పీల శ్రీనుకు అత్యంత బరువు బాధ్యతలు ఉన్నాయి. ఆయన ఈ పదవిలో తక్కువ కాలమే ఉంటారు. అయినప్పటికీ ఆయన తలకు మించిన సమస్యలు జీవీఎంసీలో ఉన్నాయి. ఒక పక్క ఆర్థిక సమస్యలు, మరొకపక్క ప్రతిపక్షాల ఒత్తిడిలు తట్టుకుంటూనే, పని చేయడానికి మొగ్గని అధికారులను దారిలోకి తీసుకురావాలి. వీటన్నిటికీ మించి జీవీఎంసీ అధికారులు ఇప్పటికే పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వీటి అన్నింటిని మేయర్ గా ఉన్న పీల శ్రీను ఏ విధంగా నెగ్గుకుంటూ వస్తారో వేచి చూడాల్సిందే! వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ఈ ఎనిమిది నెలల కాలంలో పీల శ్రీను తీసుకోబోయే నిర్ణయాలపైనే ఫలితాలు ఆధారపడి ఉంటాయి.

## విశాఖ మేయర్ ఎన్నిక లాంఛనమే!

సమర్పించి, ఆ తర్వాత పరిశీలన, అనంతరం ఓటింగ్ నిర్వహించ నున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ మేయర్ పీలా శ్రీను ఎన్నిక లాంఛనమే కానుందని నేతలు చెబుతున్నారు. వాస్తవానికి విశాఖలో 98వార్డులుండగా 21వ వార్డు ఖాళీ అయ్యింది. 97మంది కార్పొరేటర్లతో పాటు 14మంది ఎక్స్ అఫిషియో సభ్యులతో ఓటింగ్‌లో 11మంది పాల్గొనాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియను వైసీపీ బహిష్కరించనుంది. ఈ క్రమంలో 111 మందిలో నిబంధనల ప్రకారం 50శాతం అంటే 56 మంది ఎవరికి ఓటేస్తే వారే మేయర్ అవుతారని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు కూటమి పార్టీల తరఫున ఇప్పటికే 74మంది సిద్ధంగా ఉన్నారు. అందుకే మేయర్ ఎన్నిక లాంఛనమే అంటున్నారు. ఇదిలా ఉంటే మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును మేయర్ అభ్యర్థి పీలా శ్రీను ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కొద్దిసేపు జీవీఎంసీ రాజకీయాలపై మాట్లాడుకున్నారు. సోవ ంవారం విశాఖ మేయర్ ఎన్నిక కానున్న నేపథ్యంలో ఈ కలయిక ప్రాధాన్యత చేకూర్చింది.

### డిప్యూటీ మేయర్ ఎన్నిక కూడా..

మొన్నటి వరకు మేయర్, డిప్యూటీ మేయర్‌గా ఉన్న గొలగాని హరి వెంకట కుమారి, జియ్యాని శ్రీధర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టగా 74మంది కూటమి తరఫున ఓటింగ్‌లో పాల్గొని వారిద్దర్నీ దించేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు సూచనల మేరకు మేయర్ పీలా శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు అంతా సిద్ధమైనట్టు తెలిసింది. డిప్యూటీ మేయర్ ఎవరనేది ఇంకా పెండింగ్‌లోనే ఉంది. అధికారిక ప్రక్రియ వెలువడిన తర్వాత టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కూర్చుని అభ్యర్థిని ప్రతిపాదించి, అధిష్టానాలకు పంపిస్తారని నేతలు చెబుతున్నారు. మేయర్ అభ్యర్థిత్వాన్ని టీడీపీలోని గవర సామాజిక వర్గానికి కేటాయించిన నేపథ్యంలో డిప్యూటీ మేయర్‌ను సామాజిక వర్గాల ఆధారంగా జనసేన పార్టీకి కేటాయించే అవకాశం ఉందని, మహిళకే ఆ అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే డిప్యూటీ మేయర్ పదవిని బీసీ మహిళ (యాదవ)కు అప్పగించి, డిప్యూటీ మేయర్ పదవి-2ను జనసేను అప్పగించే అవకాశం ఉందని మరో వర్గం వాదనగా తెలుస్తోంది. త్వరలోనే ఈ విషయంలో స్పష్టత రానుంది.

## విశాఖలో రూ.200 కోట్ల ఆర్థిక నేరాలకు పాల్పడిన ముఠా

ఈ ముఠా చేతిలో మోసపోయినట్టు గుర్తించామని ఆయన స్పష్టం చేశారు. ఈ ముఠా నుంచి 18 మొబైల్ ఫోన్లు,ఒక ల్యాప్ టాప్,54 సెల్ ఫోన్ సిమ్ములు స్వాధీనం చేసుకున్నామని నగర సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి చెప్పారు. విశాఖపట్నం మహారాణి పేట అంగటిదిబ్బ ప్రాంతానికి చెందిన ఎస్ నరేంద్ర ఆన్‌లైన్ లోన్ యాప్‌లో కొంత మొత్తంలో నగదు అప్పు తీసుకున్నాడు.రూ.2 వేలు మినహా మిగిలినదంతా చెల్లించాడు. కానీ ఆ రూ.2 వేల కోసం అతడిని లోన్ యాప్ నిర్వాహకులు వేధించడం ప్రారంభించారు.అతడి భార్య ఫోన్‌కు మార్ఫింగ్ ఫొటోలు పంపి నరేంద్రతో వెంటనే నగదు కట్టించాలని, లేకుంటే మరిన్ని ఫొటోలు పంపిస్తామని బెదిరించారు. హతాశురాలైన ఆమె ఏం జరిగిందని భర్తను నిలదీయగా.. లోన్ యాప్ వాళ్లకు రెండు వేలు చెల్లించాలని చెప్పాడు. తమ వద్ద ఉన్న రూ.2 వేలు వెంటనే చెల్లించేశారు.అప్పటికే యాప్ నిర్వాహకులు మార్ఫింగ్ ఫొటోలను నరేంద్ర ఫోన్ కాంటాక్ట్ లిస్టులో ఉన్న వాళ్లందరికీ పంపించేశారు. దాన్ని తీవ్ర అవమానంగా నరేంద్ర భావించాడు. భార్య నిద్రలో ఉండగా.. అతడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.నరేంద్ర.. ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ వివాహం జరిగి 40 రోజులైంది. దంపతులిద్దరూ చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.




## నేడు నర్సీపట్నంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్ ) కార్యక్రమం నిర్వహణ

**నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27 , మేజర్ న్యూస్:** ఈనెల 28వ తేదీన సోమవారం నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్ ) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడ యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని ప్రజలు ఈ విషయాన్ని గమనించగలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆ ప్రకటనలో కోరారు.

## నర్సీపట్నంలో భారీగా డిఫెన్స్ మద్యం స్వాధీనం.



నర్సీపట్నం ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ : నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో గల పెద్ద బొడ్డేపల్లి లో డిఫెన్స్ మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. వివరాలు ప్రకారం 27.04.2025 ఆదివారం నాడు శ్రీ రామ చంద్ర మూర్తి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఆదేశాలు మరియు అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ సుర్జిత్ మరియు అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ వి సుధీర్ గారి ఆదేశాలు ప్రకారం శ్రీ రామ కాలనీ ,ఇంటి నంబర్ 12-33/%ూ%, ఇంట్లో డిఫెన్స్ మద్యం వున్నది అనే సమాచారం మేరకు నర్సీపట్నం పెద్దబొడ్డేపల్లి గ్రామ . వీఆర్వో మరియు వీఆర్ఏలతో కలిసి సదరు ఇంటి వద్ద వక ఆసామి వక చేతి సంచి తో బయటి వస్తూ వుండగా అతని పట్టుకోనీ,సదరు ఇంటినీ సోదా చేయగా 83 డిఫెన్స్ మద్యం బాటిల్స్ 14 బ్రాడులో ఒక్కోటిటి 750 %ఎశ్రీ% సైజ్ ఉనాయి వాటి మార్కెట్ విలువ రూ 90,800.00 అనియు ఈ రైడ్ లో కానిస్టేబుల్ లావణ్య , హెడ్ కానిస్టేబుల్ నాగ శంకర్ మరియు బాబురావు సబ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, అభిషేక్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు సీఐ. సునీల్ కుమార్ తెలిపారు అక్రమ డిఫెన్స్ మద్యం కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టుకి పంపించామని అని సీఐ సునీల్ కుమార్ తెలిపారు

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

కశింకోట, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:కశింకోట మండలంలోని తాళ్ల పాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి నంసింగపల్లి సబ్ స్టేషన్ 11 కె.వి తాళ్లపాలెం ఫీడర్ ఆర్ డి ఎస్ ఎస్ పనులు కారణంగా 28న సోమవారం ఉదయం 08:00 గంటలనుండి మధ్యాహ్నం 2:00 వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె తుని,ఎన్ జి పాలెం, త్రిపురువానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం,కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంట వానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరు పాలెం, నరసాపురం, సోమవరం, యేను గుతుని, చిన్న యెనుగు తుని, భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కోత అచ్చెర్ల, వె ం ం న య్ య ే ట , గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. తాళ్లపాలెం ఏజీఎల్ ఫీడ ర్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ వినియోగదారులకు విద్యుత్ వేళలు మార్పులు ఉదయం 4:00 గంటల నుండి ఉదయం 8:00 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ ఇవ్వబడిందని, ఆయా గ్రామాల ఏపీ ఈపీడ ీసీఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కశిం కోట డివిజన్ ఈఈఎస్ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** నర్సీపట్నం నియోజకవర్గంలో వివిధ దీర్ఘ రోగాలు, అనారోగ్యాలతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటికే అనేకమందికి గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆర్థిక సహాయం అందజేశారు. తాజాగా నర్సీపట్నం స్పీకర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం మాకవ రపాలెం మండలం పాపయ్యపాలెం గ్రామానికి చెందిన కసిరెడ్డి రామలక్ష్మికి రూ.3 లక్షల 69 వేల చెక్కును గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమానికి సీఎం సహాయనిధి ఎంతో మద్దతుగా నిలుస్తుందని, ఆపదలో ఉన్న వారికి ఇది గొప్ప ఆశ్రయంగా మారిందని తెలిపారు. గత తొమ్మిది నెలల్లో నియోజకవర్గంలోని 24 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని వివరించారు. ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండల అధ్యక్షుడు యర్రాపాత్రుడు, సర్పంచ్ అల్లునాయుడు, మాకవరపాలెం మండలం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించిన డాక్టర్ గోపాలరావు




**నర్సీపట్నం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నింజాస్ అకాడమీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఉచిత స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఆదివారం స్థానిక ప్రముఖ వైద్యులు డాక్టర్ అధికారి గోపాలరావు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. చిన్నతనం నుండి కరాటే బాక్సింగ్ తదితర మార్షల్ ఆర్ట్స్ లో అంకిత భావంతో శిక్షణ పొందడం ద్వారా అవార్డులు గెలుచు కోవడమే కాక, సమాజంలో మంచి గుర్తింపు పొందుకుంటారన్నారు. క్రీడల పట్ల తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జే ఎస్ ఎస్ నాగేశ్వరరావు, విశ్రాంత అధ్యాపకుడు మొగిలిపిల్లి నారాయణమూర్తి, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు, కురసా చిట్టిబాబు, బాలకృష్ణ, సీనియర్ కోచ్ ఎర్రా శేఖర్, శాప్ కోచ్ అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## రావికమతం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం



**రావికమతం ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:** రావికమతం ప్రీమియర్ లీగ్ పేరుతో క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లో లీగ్ పోటీలు ను సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, గొంప ఎంఎంటీసీ గెంజి సూర్యనా రాయ ణ, సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు , హై స్కూల్ చైర్మన్ బూసాల అప్పారావు లు ప్రారంభించారు., బుచ్చయ్యపేట, మాడుగుల మండలాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు ను లాటరీ పద్ధతిలో 9 జట్లుగా విభజించారు. 15 రోజుల పాటు కొనసాగునున్న ఈ లీగ్ పోటీలలో ఒక్కొక్క జట్టు పది ఓవర్లు చొప్పున ఆడుతారని. నిర్వాహకులు తెలిపారు. రోజుకు నాలుగు జట్ల మధ్య పోటీలు ఉంటాయని చెప్పారు. ఫైనల్ విజేతలకు వరుసగా 15 వేలు, 10వేలు, 6వేలు నగదు బహుమతితో పాటు, ట్రోఫీలు బహుకరిస్తామని నిర్వాహకులు వివరించారు.

ఎంపైర్లుగా వెయ్యపు వెంకటేశ్వర్లు గెంజి నాగేశ్వరరావు లు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పులగాయల సత్యనా రాయణ , పులగాయల గోవిందా , గంజి ఈశ్వరరావు , ఉప్పునూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు

## అక్రమ మైనింగ్ పై చర్యలేవి శీర్షికన సూర్యలో కథనాన్ని ఖండించిన మైనింగ్ శాఖ

రావికమతం ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ : మండలంలో గుడివాడ రెవెన్యూ పరిధి కొండపై అక్రమ మైనింగ్ కు సన్నాహాలు జరుగు తున్నాయన్న వైనాన్ని ఈనెల 25న నేటి దినపత్రిక సూర్యలో అక్రమ మైనింగ్ పై మైనింగ్ శాఖ అధికారుల చర్యలేవి శీర్షిక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై నివేదిక ఇవ్వాలన్న కలెక్టర్ ఆదేశాలు మేరకు నర్సీపట్నం డివిజనల్ గనులు మరియు భూగర్భ శాఖ అధికారి జి. శివాజీ కలెక్టర్ కు ఇచ్చిన ఖండన రిపోర్ట్ అంశాలు ఇలా ఉన్నాయి. గుడివాడ రెవెన్యూ పరిధి కొండ పై బ్లాక్ మెటల్ తవ్వకాలకు పి ఆనందభారతి గతంలో లైసెన్సు పొందినప్పటికీ రెన్యూవల్ కు అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించకపోవడంతో లీజు రద్దు చేశారని నివేదికలో పేర్కొన్నారు. దీనిపై సంబంధిత యజమాని అప్పిల్ కు కూడా వెళ్లినప్పటికీ అక్కడ కూడా చుక్కెదిరయింది. ఈనెల 22న డివిజన్ పరిధిలో గనులు తనిఖీలు లో భాగంగా గుడివాడ కొండ పై కూడ తమ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టామని వివరించారు. ఇక్కడ ఎటువంటి తవ్వకాలు జరగలేదని తెలియజేశారు. 23న ఈ కొండపై తవ్వకాలు సన్నద్ధం అవుతున్నరన్న సమాచారం అందడంతో రావికమతం రెవెన్యూ అధికారులకు సంబంధిత సమాచారాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. రావికమతం రెవెన్యూ సిబ్బంది గుడివాడ కొండ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారని, ప్రస్తుతం ఇక్కడ డివిజనల్ గనుల భూగర్భ శాఖ అధికారి తన నివేదికలో పేర్కొన్నారు.

## నేటి నుండి బాడంగి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు



**బాడంగి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు, బాడంగి శాఖ గ్రంథాలయంలో 2025 ఏప్రిల్ 28వ తేదీ నుండి 2025 జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించడం జరుగుతుందని బాడంగి శాఖ గ్రంథాల అధికారి ఆర్ దుర్గాప్రసాద్ అన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 40 రోజులు పాటు ప్రతి రోజు ఉదయం 8:00 గంటల నుండి 11:00 గంటల వరకు ఈ తరగతులు జరుగనున్నాయి అని ఈ తరగతుల్లో విద్యార్థులు తమ శాస్త్రీయ అవగాహనను అభివృద్ధి చేసుకోవడానికి మంచి అవకాశం పొందనున్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడే పిండ్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి మరియు ఉపాధ్యాయులు, అలాగే బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ కోరారు. గ్రంథాలయ అభివృద్ధికి ఇది మంచి అవకాశమని పేర్కొంటూ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భవిష్యత్తును మెరుగుపర్చుకోవాలని వారు సూచించారు.

## విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక వేసవి వినోద శిబిరాన్ని సందర్శించిన జిల్లా ఉప విద్యా శాఖ అధికారి మోహనరావు



**బొబ్బిలి ఏప్రిల్ 27: మేజర్ న్యూస్:** జన విజ్ఞాన వేదిక, గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో బొబ్బిలి లో జరుగుతున్న వేసవి వినోదం శిబిరంలో ఉప విద్యాశాఖాధికారి మోహనరావు మాట్లాడుతూ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అనేక అంశాల్లో సృజనాత్మకత ను, శాస్త్రీయ దృక్పథం కల్పించడం కోసం చేస్తున్న ఈ ప్రయత్నం లో విద్యార్థులు సఫలీకృతులు కావాలని అన్నారు. నైతిక విలువలు, మానవీయ కోణం, సోదరి భావం పెంపొందించే దిశగా విద్యార్థులు కృషిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముట్నూరు వేణు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి, గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్ వి రమణమూర్తి , రిసోర్స్ పర్సన్ లు , స్వామి నాయుడు, గౌరు నాయుడు, మల్లేశ్వరరావు, శ్రీనివాస్,ప్రవీణ్,రాజు,రమేష్ లతో పాటు యూటీఎఫ్ నాయకులు ప్రసన్న కుమార్, త్రినాథ్, పాల్గొన్నారు.

## మే డేను విజయవంతం చేయాలి



**బొబ్బిలి ఏప్రిల్ 27: మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కార్యక్రమం ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో విశ్రాంత రైల్వే సీనియర్ జనరల్ మేనేజర్ రంపా వెంకట సూర్య రాఘవరావు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతీ శీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు తమటాల అప్పలనాయుడు, రాయితీ సత్యం, ప్రజా కళామండలి, (పికెఎస్) రాష్ట్ర నాయకులు తూముల సింహాచలం, ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు.

## కర్ణాటక గాయని శృతి సారణికి అభినందన



**విజయనగరం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** ప్రముఖ కర్నాటక సంగీత గాయని వంకాయల శృతి సారణి ఆలిండియా రేడియో భక్తి సంగీత గానంలో 'ఎ' గ్రేడ్ హోదా సాధించిన సందర్భంగా ఆమెను సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఆదివారం అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరానికి చెందిన ప్రముఖ మృదంగ విద్వాంసులు వంకాయల నరసింహం మనవరాలు. కర్ణాటక సంగీత సంప్రదాయాల సంరక్షణ, ప్రోత్సాహానికిగాను ఆమెకు ఏ గ్రేడ్ లభించిందని అన్నారు. శృతి సారణి మాట్లాడుతూ తాను కర్ణాటక సంగీతాన్ని ప్రొఫెసర్ కె. సరస్వతి, ఎం.ఎస్.ఎన్.మూర్తిల పర్యవేక్షణలో శిక్షణ పొందినట్టు తెలిపారు.

## తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు



**బొబ్బిలిరూరల్,ఏప్రిల్27: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం, శివడవలస గ్రామంలో వేసవి కాలం వచ్చిన తరుణంలో తాగు నీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేస్తున్నట్టుగా గ్రామ సర్పంచ్ వెంగళ లక్ష్మి రాణి తెలియజేశారు. ఆదివారం బైరిపురం సెంటర్ వద్ద ఉన్న నీళ్ల ట్యాంక్‌ను పరిశుభ్రం చేశారు. అనంతరం ట్యాంక్ లోని త్రాగునీటిని క్లోరిషన్ చేయించారు. అలాగే త్రాగునీటి సమస్య గ్రామానికి వేసవిలో సమస్య ఎక్కువ వస్తుందని దృష్టిలో పెట్టుకొని మన బీసీ కాలనీ వెనకాల ఉన్న బోరు మన ట్యాంక్ కి నీటిని సప్లై చేయించి ఆ నీటిని గ్రామానికి పంపించే ఏర్పాట్లు అప్పట్లో అప్పట్లో చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం మన గ్రామానికి వేసవిలో ఎలాంటి నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ప్రజలకి తెలియజేశారు.




## ఉగ్ర దాడుల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** దేశంలో ఉగ్రవాదులు కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం ప్రాంతంలో దాడులకు తెగబడి, భారతీయులపై కాల్పులకు పాల్పడడంతో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ ఆదేశాలతో అప్రమత్తమై, జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో ఆకస్మికంగా వాహన తనిఖీలు, లాడ్జిలు, హెరిటల్స్, పబ్లిక్ ప్రాంతాల్లోను తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 27న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో దాడులకు తెగబడిన నేపథ్యంలో రాష్ట్ర డిజిపి ఆదేశాలతో అప్రమత్తమై, జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా వాహనాలు, లాడ్జిలు, హెరిటల్స్, పబ్లిక్ ప్రాంతాలు, బస్టాండులు, రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 26న ఏక కాలంలో తనిఖీలు ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి, రైల్వే స్టేషన్లు, బస్టాండులు, ప్రధాన జంక్షన్లు వద్ద ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి, అనుమానితుల బ్యాగులను తనిఖీ చేసామన్నారు. పోలీసుశాఖకు చెందిన స్నిఫర్ డాగ్స్, బాంబ్ డిస్పోజల్ బృందాలు ముఖ్య కూడళ్ళు, రైల్వే స్టేషన్లు, బస్టాండుల వద్ద బాంబ్లను గుర్తించే ప్రత్యేకమైన ఇక్విప్మెంట్ తో తనిఖీలు చేపట్టారు. జిల్లాలోకి ప్రవేశించి ప్రధాన మార్గాలు, సరిహద్దు జిల్లాలకు వెళ్ళే ముగింపు ప్రాంతాల్లోని ప్రధాన రహదారుల వద్ద పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టి, 615 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను గుర్తించేందుకు లాడ్జిలు, హెరిటల్స్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి, బస చేసే వ్యక్తు లు ఎందుకు వచ్చింది, ఏ పని మీద వచ్చింది తెలుసుకొని, వారి గుర్తింపు కార్డులను పరిశీలించి, అనుమానితుల వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ డివైజ్లతో తనిఖీ చేసి, వారి నేరచరిత్రను పరిశీలించారు. తనిఖీల్లో 13మంది వ్యక్తులు ఇతర ప్రాంతాల నుండి వివిధ పనుల మీద జిల్లాకు వచ్చి, లాడ్జిల్లో బస చేస్తున్నట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17 ప్రాంతాల్లో ఏంటి సేబిటేజ్ తనికీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించగా, సంబంధిత సిఐలు, ఎస్ఐలు, డాగ్ స్క్వాడ్ బృందాలు, బి.డి.టీం బృందాలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీల నిర్వహణలో పాల్గొన్నారు.

## రెల్లివలసకు తీరనున్న స్మశాన వాటిక సమస్య

### రూ.50 లక్షల వ్యయంతో స్వర్గధామం నిర్మాణ పనులు

**పూసపాటిరేగ,ఏప్రిల్ 27,మేజర్ న్యూస్:** ఒకప్పుడు ఈ పంచాయతీలో సరైన స్మశాన వాటిక ఉండేది కాదు. అత్యధిక జనాభా ఉండే ఈ పంచాయతీలో చనిపోయిన వారిని స్మశాన వాటికకు తీసుకురావాలంటే ఇబ్బందులు పడేవాడు. స్మశాన వాటిక వద్ద ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడేవారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని పంచాయతీలో ఉన్న స్మశాన వాటికకు ఆహ్లాద తర్వాత వాతావరణంలో స్వర్గధామంగా తీర్చిదిద్దేందుకు ఎంపీపీ నడుం బిగించారు. ఇందుకుగాను నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆ పంచాయతీయే మండలంలోని రెల్లివలసుకు చెందిన స్వర్గధామంగా చెప్పవచ్చును. మండలంలోని పెద్ద పంచాయతీగా రెల్లివలస గుర్తింపు పొందినప్పటికీ ఇదే పంచాయతీ గడ్డ నుంచి పలువురు ఉన్నత స్థానాల్లో పదవులు అలంకరించినప్పటికీ సరైన స్మశాన వాటిక ఉండేది కాదు. చంపావతి నది ఆనుకునే ఓ పక్క డంపింగ్ యార్డ్ మరో పక్క స్మశాన వాటిక ఉండడంతో అసౌకర్యాల మధ్య దహన సంస్కారాలు నిర్వహించేవారు. కనీసం నీటి సౌకర్యం కూడా లేకపోవడంతో స్నానాలు చేసేందుకు కూడా చంపావుతున్నదిలో దూరా భారంగా వెళ్లి అంత్యక్రియల అనంతరం స్నానాలు చేసేవారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని సొంత గ్రామానికి కొంతైనా మేలు చేయాలన్న ఉద్దేశంతో ఇదే గ్రామంలో నివసిస్తున్న ఎంపీపీ మహంతి కళ్యాణి సొంత గ్రామానికి తన మండల పరిషత్ గ్రాంట్ నుంచి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని పరితపించారు. ఇందుకుగాను మండల ఇంజనీరింగ్ అధికారితో అంచనాలు తయారు చేయించారు. అన్ని



హంగులతో కూడిన స్వర్గధామం ను నిర్మాణ పనులు చేపట్టేందుకు మండల పరిషత్ గ్రాంట్ నుంచి రూ.50 లక్షల వ్యయంతో అభివృద్ధి నిర్మాణ పనులు చక చకా సాగిపోతున్నాయి. ఆరయకరా స్థలంలో ముందుగా ప్రహరీ గోడలను నిర్మించడంతోపాటు పిరమిడ్ ఆకారంలో నిర్మాణాలు ఆకర్షణీయంగా చేపడుతున్నారు. వీటితోపాటు అంత్యక్రియలకు వచ్చే వారికి ప్రత్యేక స్నానపు గదుల సదుపాయంతో పాటు డ్రెస్సింగ్ రూమ్ లాంటివి ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ప్రత్యేక రిగ్గు బోర్లను ఏర్పాటు చేసి నీటి వసతి సమృద్ధిగా ఉండే విధంగా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా స్వర్గధామం వద్ద వచ్చిన శవాలను కాల్చేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యుత్తు ద్వారా కాల్ చేయ విధంగా ఉండడంతో పాటు హిందూ ధర్మ ప్రకారం కాల్చిన అస్తికులను వేరేచోట భద్రపరుచుకునేందుకు సౌకర్యాలను కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. అదే విధంగా స్వర్గధామంకు ముఖద్వారంగా శివుని విగ్రహంతో కూడిన ముఖద్వారంగా తీర్చిదిద్దేందుకు శిల్పులు సన్నద్ధం చేస్తున్నారు. ఒకప్పుడు కనీస సౌకర్యాలు లేని ఈ స్మశాన వాటికకు వస్తే ఇబ్బంది పడేవారు ఇకనుంచి ఆ సమస్య ఉండబోదని స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.




## సింహాచలం చందనోత్సవానికి
# ఆర్టీసి ప్రత్యేక బస్సులు!

**శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:**

ఈ నెల 30వ తేదీ నాడు సింహాచలం అప్పన్నస్వామి నిజరూప దర్శనానికి వెళ్ళే భక్తుల సౌకర్యార్థం శ్రీకాకుళం బస్ స్టేషన్ కాంప్లెక్స్ నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణాధికారి, ఏ.విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన అధికారులతో సమావేశమై, ఈ ప్రత్యేక బస్సులకు సాధారణ ఛార్జీలను మాత్రమే వసూలు చేస్తామని తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా శ్రీకాకుళం బస్ స్టేషన్ నుండి రణస్థలం, నాతవలస, విజయనగరం, పద్మనాభం, సొంట్యాం మీదుగా అడ వివరం రణస్థలం, తగరపువలస, ఆనందపురం, సొంట్యాం మీదుగా అడవి వరం వరకు ప్రత్యేక బస్సులను నడుపుతామన్నారు. అడివివరం గోశాల నుంచి కొండపైకి 13 సిటీ బస్సులు నడుపుతున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్లు, ట్రాఫిక్, మెకానికల్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ వాయిదా

## పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి.

**పలాస,ఏప్రిల్ 27,మేజర్ న్యూస్:**

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం మే 10 వ తారీఖున జరగవలసిన జాతీయ లోక్ అదాలత్ జులై 5వ తేదికి వాయిదా పడినట్టు పలాస జూనియర్ సివిల్ జడ్జి మరియు అధ్యక్షులు మండల న్యాయ సేవ సంఘం అయిన యు మాధురి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.న్యాయవాదులు, కక్షిదారులు పోలీసులు మరియు ఎక్స్ఛేంజ్ సిబ్బంది గమనించి సంబంధిత చర్యలు చేపట్టగలరని జడ్జి యు.మాధురి కోరారు.

# సీతారాంను శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్మూర్తి



**ఆమదాలవలస, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్**

ఆమదాలవలస మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామమూర్తి, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను ఆదివారం ఆమదాలవలస లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ్మినేని సీతారాంను వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీలో స్థానం కల్పిస్తూ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొద్దిరోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీరామమూర్తి పార్టీ శ్రేణులతో సీతారాంను కలిసి, పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఎంపీపీ ప్రతినిధి మానుకొండ వెంకటరమణ, సర్పంచులు గొంటి కృష్ణ, చిలకలపల్లి సురేష్, ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, పార్టీ నాయకులు బగ్గు కుమార్, మెట్ట వసంతరావు, తిర్లంగి శ్రీనివాసరావు, దన్నాన సత్యనారాయణ, తమ్మినేని వేణు ఉన్నారు.

### మత్స్యకార భరోసాను ప్రారంభించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు



**రణస్థలం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ :**ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్ల పాలెం లొ మత్స్యకార భరోసా కార్యక్రమం కి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రణస్థలం సర్పంచు పిన్నిటి వెంకట భానోజీ నాయుడు మత్స్య బొమ్మను ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం లొ ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉంటూ వారికి చేయూతను అందించి ముందుకు నడిపించాలని కోరారు. స్థానిక ఏం ఎల్ ఏ ఎన్ఈఆర్ కృషి, పేదల పాలిట దయాగుణం వెలకట్ట లేనిది అని, ఇటువంటి మహత్తరమైన నాయకులకు ఎచ్చెర్ల నియో ఓజకవర్గం ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. బాబు గారు మా ఏం పి గారిపై ఉంచిన నమ్మకం నిలపెట్టుకుంటాం. మండల పార్టీఅధ్యక్షులు లంక శ్యామల రావుకి ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరిపించిన ప్రతిఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

### వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటాం: ఏబీవీపీ



**టెక్కలి మేజర్ న్యూస్:27**

వేసవి సెలవుల్లో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటామని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిగిలిపల్లి మదన్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం టెక్కలి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి సెలవులు పూర్తికాకుండానే ప్రైవేట్ పాఠశాలలో తరగతులు నిర్వహిస్తే ఖచ్చితంగా అడ్డుకుంటామన్నారు. ఇలాంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పవర్ బోర్ నిర్మాణానికి శంకుస్థాపన



**పలాస,ఏప్రిల్ 27,మేజర్ న్యూస్.:**పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం 26 వ వార్డు గొల్లవీధి లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందువల్ల పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశానుసారం ఆదివారం వార్డు కౌన్సిలర్ తంగుడు ఆషారాణి తో పవర్ బోరు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు,కౌన్సిలర్ ప్రతినిధి తంగుడు హరి శంకర్,మల్లా ప్రకాశరావు వార్డు పెద్దలు పాల్గొన్నారు.అనంతరం కమిషనర్ నడిపేన రామారావు వార్డు పర్యటనలో భాగంగా పురాతన కాలం నుంచీ కూడా ఎంతో ఘనమైన చరిత్రను పొంది ఉన్న కాశీబుగ్గ 10వ,వార్డులో గల కాశీగుండం శ్రీశ్రీశ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయం కోనేరు,ప్లాట్ఫార్మ్ పరిసర ప్రాంతం లో గల శానిటేషన్ స్థితిగతులను క్షేత్రస్థాయిలో కలియ తిరుగుతూ పరిశీలించి,అభివృద్ధి ప్రణాళికలను రచించేందుకు,కాశీగుండం చరిత్రను ఆరా తీశారు.అలాగే ప్రత్యేక పారిశుధ్య పనులలో భాగంగా కాలువల డీసిల్టేషన్ పనులలో కాలువల్లో పేరుకుపోయిన సిల్టును రిమూవ్ చేయించడానికి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ( డీజిల్ స్టేషన్ ఆఫ్ (డ్రైన్స్) లో భాగంగా కాశీబుగ్గ రైల్వే గేట్ డౌన మేజర్ డ్రైన్ చివరి భాగమున సిల్ట్ ను కమిషనర్ రామారావు పర్యవేక్షణలో తీయించారు.ఈ కార్యక్ర ‌మంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉదయ్ కుమార్ త్యాడి,వెంకటేష్ మరియు శానిటరీ సూపర్వైజర్లు సోమేశ్వరరావు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మేల్కొపేది జర్నలిస్టులే: ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:ప్రజలను అన్ని రంగాల్లో చైతన్యం చేస్తూ సమాజాన్ని మేల్కొపేది జర్నలిస్టులేనని శ్ ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ జంక్షన్ రెవెన్యూ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ జిల్లా మహాసభలను ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యమత్యంగా ఉంటూ వారి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో జర్నలిస్టల పాత్ర కీలకమైనదన్నారు. సమాజంలో న్యాయవ్యవస్థ, రాజకీయాలు, ప్రజలు, జర్నలిజం నాలుగు స్తంభాలని, జర్నలిజం అంటే ప్రజల్లోనూ, అధికారుల్లోనూ ఎంతో గౌరవం ఉందని తెలిపారు. ఈ వృత్తికి మరింత గౌరవం తెచ్చేలా జర్నలిస్టులు నడుచుకోవాలని చెప్పారు. జర్నలిజం గౌరవంగా, పవిత్రంగా భావించబడే ఒక రంగం అని తెలిపారు. ఇది సమాజానికి సమాచారాన్ని అందించే ఒక బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, జర్నలిజం సమాజంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని, ప్రజాస్వామ్యానికి జర్నలిజం అవసరం అని అన్నారు. జర్నలిజం సమాజానికి సమాచారం అందించడం ద్వారా ప్రజలను అవగాహన కలిగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఇది రాజకీయాలను పర్యవేక్షిస్తుందని, ప్రజలకు సమాచారం అందించడం ద్వారా అవినీతిని నిరోధిస్తుందని, జర్నలిజం ఒక ముఖ్యమైన బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, దీనిని గౌరవించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు తధ్యం



మెలియాపుట్టి. ఏప్రిల్ 27. మేజర్ న్యూస్....


కూటమి ప్రభుత్వ పాలనలో మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు తథ్యమని టీడీపీ గిరిజన కార్యనిర్వాహక కార్యదర్శి,మాజీ వైస్ ఎంపీపీ బైరిసింగి దినకర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కొంతమంది వైసీపీ నాయకులు ఐటిడిఏ కావాలని ఇప్పుడు డిమాండ్ చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు.శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ లేకపోవడానికి గత వైసీపీ ప్రభుత్వమే కారణమని దుయ్యబట్టారు.ఇటీవల పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు గతంలో ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం మెళియాపుట్టి లో ఐటీడీఏ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదించడం అందరికీ తెలిసిందే . జిల్లాల విభజించినప్పుడు కనీసం గిరిజనుల అభిప్రాయాలు వైసీపీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని మండిపడ్డారు. జిల్లాలు విభజించడం వల్ల లాభాము కంటే నష్టమే జరిగిందని ఇది తెలుసుకొని మాట్లాడాలన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం అన్ని గిరిజన గ్రామాలకు రహదారులతో పాటు నెట్వర్క్ సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలు ఉండకూడదని లక్ష్యముతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అన్ని గిరిజన గ్రామాలకు సిసి రోడ్లు వేస్తున్నరన్నారు. కూటమి ప్రభుత్వం తోనే గిరిజనులు అభివృద్ధి సాధ్యమని బైరిసింగి దినకర్ అన్నారు.

## ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో డెల్టా 75వ ప్రతిష్టాత్మక కార్యక్రమం




**బొబ్బిలి ఏప్రిల్ 27: మేజర్ న్యూస్:** బొబ్బిలి ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కళాశాల లో ఆదివారం డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తమంతట తామే ఒకరోజు వృత్యంత శిక్షణ తరగతులు రాష్ట్ర స్థాయిలో విద్యారంగ చరిత్రలో మొట్టమొదటి సారిగా నిర్వహించడం జరిగింది. ఇంగ్లీష్ కాంప్రహెన్షన్, గ్రామర్ మరియు వొకాబులరీ, క్రియేటివ్ ఎక్స్ప్రెషన్స్ అంశాలలో క్లిష్టతరంగా ఉన్న టాపిక్స్ పై సింపుల్ టీచింగ్ టెక్నిక్స్ పై అవగాహన మరియు డిస్కషన్ పద్ధతిలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శ్రీ కే. మోహన్ రావు మాట్లాడుతూ ఈ ఒక రోజు వృత్యంతర కార్యక్రమం ఆంగ్ల భాష యొక్క నైపుణ్యాలు పెంపొందించుటకు ఎంత గానో ఉపయోగ పడింది అని, అలానే ఉపాధ్యాయుల కృషి పదవ తరగతి ఫలితాలు పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహించారు అని తెలియజేసారు. వాసు విద్యా సంస్థల వ్యవస్థాపకులు (రౌతు రామ్మూర్తి నాయుడు, రౌతు వాసుదేవ రావు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం ప్రతినిధులు, హాజరయ్యారు. కోర్సు డైరెక్టర్ గా డాక్టర్ చోడిగంజి రవి , రిసోర్స్ పర్సన్ గా బి. పరమేశ్వర రావు, ఎల్. పరశు నాయుడు, బొత్స గణేష్ వ్యవహరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సుదూర ప్రాంతాలు అయిన ఏలూరు, తూర్పు గోదావరి , పశ్చిమ గోదావరి, పలాస, శ్రీకాకుళం నుంచి ఆసక్తి గల 50 మంది ఇంగ్లీష్ టీచర్స్ విద్యార్థుల విద్యా ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని తమను తాము విద్యాపరంగా అభివృద్ధి చేసుకోవడం.. బోధన వ్యూహాలను మెరుగుపరుచుకోవడం కోసం ట్రైనింగ్ క్లాసులకు హాజరు అయి వారి యొక్క సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఈ రోజు ఓరియెంటేషన్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది అని హర్షం వ్యక్తం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిలకు, ఉపాధ్యాయులకు, కాలేజ్ యాజమాన్యం నకు, ఈ కార్యక్రమంను శశి విజయవంతం చేసిన అందరికీ డెల్టా ఫౌండర్ ఎం. విజయ్ మోహన్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## లచ్చుయ్యపేట గ్రామ ఎంపీటీసీ ఇంట జరిగిన రజస్వల శుభ కార్యక్రమం



**పార్వతీపురం,సీతానగరం ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం, లచ్చుయ్యపేట గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు స్థానిక ఎంపీటీసీ సభ్యులు అక్కపోలు సింహాచలం మనవరాలు చి, తన్మయి రజస్వల శుభ కార్యక్రమం నేడు గ్రామంలో జరగగా ముఖ్య అతిథిగా పార్వతీపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు మండల పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులుతో పాటు పాల్గొని చి, చిన్నారిని ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి నడిమింటి రామకృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు బి గౌరీ నాయుడు, జిల్లా పార్టీ ప్రతినిదులు, నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం 'చెత్త' పాలన: కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పార్వతీపురం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మున్సిపాలిటీలో ఇదేం "చెత్త" పరిపాలనని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి నాయకులు ప్రశ్నించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి చుక్క చంద్ర రావు తదితరులు పార్వతీపురం మున్సిపాలిటీలోని రాయగడ రోడ్డులో గల చెత్త డంపింగ్ యార్డ్ వద్ద అంతర్ రాష్ట్ర రహదారి పై వేసిన చెత్త డంపింగ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపల్ పాలన గాడి తప్పిందని ఆరోపించారు. దానికి ఉదాహరణగా అంతర్రాష్ట్ర రహదారిపై చెత్త డంపింగ్ ను చెప్పుకోవచ్చు అన్నారు. గతంలో వైసీపీ పాలనలో వర్షాకాలంలో డంపింగ్ యార్డ్ లోకి వాహనాలు వెళ్ళవంటూ అంతర్రాష్ట్ర రహదారి లో చెత్తను డంపు చేసే వారన్నారు. ఇప్పుడు కూటమి పాలనలో వైసీపీకి ఏమి తక్కువ తీసిపోమన్నట్లు వేసవిలోనే అంతర్రాష్ట్ర రహదారిపై చెత్తను డంపింగ్ చేస్తున్నారన్నారు. వైసిపి, కూటమి రెండింటి పాలన దొందు దొందేనని ఆరోపించారు. చెత్త డంపింగ్ యార్డ్ ను తరలిస్తామంటూ అప్పట్లో వైసీపీ, ఇప్పట్లో




కూటమి పార్టీలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయన్నారు. అధికారంలోకి వచ్చాక అప్పుడు వైసిపి ఇప్పుడు కూటమి రెండు పార్టీలు చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు పై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. పార్వతీపురం మున్సిపాలిటీగా అవతరించినప్పుడు రాయగడ రోడ్డులో ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డ్, ఇప్పుడు పట్టణం పెరగటం వలన ప్రతిరోజు మున్సిపాలిటీలో తయారయ్యే చెత్తను డంపింగ్ చేసేందుకు స్థలం సరిపడటం లేదన్నారు. దీంతో పక్కనే ఉన్న గోప సాగరాన్ని దాదాపు మూడు ఎకరాల మేర చెత్త వేసి కబ్జా చేశారని అన్నారు. చెరువుల కబ్జాలను అడ్డుకోవాల్సిన మున్సిపాలిటీ చెరువులు కబ్జా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సుమారు 32 ఎకరాల విస్తీర్ణం కలిగిన గోపసాగరం కబ్జా చేసి చెత్త వేయడం వలన అందులో చేపలు మృత్యువాత పడుతున్నాయన్నారు. చెత్తనీరు పొలాల్లోకి రావడంతో ఆయకట్టు రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రమంతా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి సంపద తయారు చేస్తుంటే... పార్వతీపురంలో మాత్రం అందుకు వ్యతిరేకంగా చెత్త శాగ్రిగేషన్ కానీ, చెత్త నుండి సంపద తయారీ కానీ జరగటం లేదని ఆరోపించారు. పక్కనే ఉన్న బొబ్బిలిలో జరుగుతున్న కార్యక్రమం పార్వతీపురంలో జరగకపోవడం అన్యాయమన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ దృష్టి సారించాలన్నారు. వేసవిలో చెత్త డంపింగ్ యార్డులో పొగ మంటలు ప్రారంభం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

చెత్త డంపింగ్ యార్డ్ నిర్వహణతోపాటు మున్సిపాలిటీలో 24/7 పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రజలకు ఆరోగ్యాన్ని అందివ్వాలి అన్నారు. రాయగడ రోడ్డు లోని చెత్త డంపింగ్ యార్డ్ వలన, చెత్తను రోడ్డుపై డంప్ చేయటం వలన కొమరాడ మండలం తో పాటు ఒడిశా నుండి రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే సమీపంలో ఉన్న జట్టు ఆశ్రమం, జగన్నాథపురం, వివేకానంద కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. డంపింగ్ యార్డ్ లో పొగ మంటలు వచ్చే సమయంలో పలుమార్లు బాధితులు ఆందోళన చేపట్టే సందర్భాలను గుర్తు చేశారు. తక్షణమే అంతర్ రాష్ట్ర రహదారిపై డంపింగ్ చేసిన చెత్తను తొలగించాలని కోరారు. చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు, నిర్వహణ, గోప సాగరంలో కబ్జాలు తలగింపు పట్ల పాలకులు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరారు.

## కొట్టక్కిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక





**రామభద్రపురం, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొట్టక్కి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఎంతో కోలాహలంగా జరిగింది. 2004 నుంచి 2009 వరకు విద్యాసంవత్సరాల్లో పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా ఈ ఆత్మీయ కలయికలో కలిసి వారి తీపి జ్ఞాపకాలు నెమర వేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడి ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంఘంలో ఉన్నవారంతా ఈ కలయికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు ఆర్.నరసింగరావు, మందా ప్రసాదరావు, రామచంద్రరావు, డాక్టర్ రావాడ భాస్కరరావు, సుజాతలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు కూడా బహుకరించారు. అలాగే ఈ విద్యార స్థలంతా ఒక సామావేశంగా ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో మంచి మంచి కార్యక్రమాలు రూపొందించుకోవడమే కాకుండా తరచూ ఇటువంటి సమావేశాల్లో పాల్గొనాలని నిర్ణయి ఎంచుకున్నారు. ఈ సందర్భంగా కొట్టక్కి పాఠశాల ప్రస్తుత విద్యార్థులు ఆలపించిన గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## వేగవతి నదిలో ఇసుక త్రవ్వకాలు చేపడితే కఠిన చర్యలు



**బాడంగి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** తాజాగా వచ్చిన ప్రభుత్వ ఆదేశాల మేరకు, బాడంగి తహసీల్దార్ సుధాకర్ ఆదేశాల మేరకు ఆదివారం పాల్తేరు గ్రామ రెవెన్యూ అధికారి వేగవతి నది పరివాహక ప్రాంతమైన పాల్తేరు గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఎటువంటి ట్రాక్టర్లు లేదా నాటు బండ్లు లేవని గుర్తించారని తాసిల్దార్ విలేకరులకు తెలిపారు. ఇసుక తవ్వకాలు నిషేధించబడి ఉన్న నేపథ్యంలో, తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు సమాచారం అందించామని తహసీల్దార్ తెలిపారు. జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం, వేగవతి నదిలో పీడిఓ సహాయంతో పర్యవేక్షణ పెంచబడిందని పేర్కొన్నారు.ప్రస్తుతానికి అక్కడ ఎటువంటి అనధికారిక తవ్వకాలు జరగలేదని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు గుర్తించబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## యుద్ధానికి మాజీ సైనికులు సిద్ధం



**చీపురుపల్లి ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:** భారత్, పాకిస్తాన్ల మధ్య యుద్ధమే అనివార్యమైతే మాజీ సైనిక ఉద్యోగులుగా తాము సైతం సిద్ధంగా ఉన్నామని మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు కాపరోతు మురళీధర్ రావు ఆదివారం విలేకరులకు తెలిపారు. దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఉగ్రవాద శక్తులను అడ్డుకోవడానికి మాజీ సైనిక ఉద్యోగులుగా తాము కూడా కథన రంగంలో దిగడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా వున్న మాజీ సైనికులు సైతం తిరిగి సైన్యం లో చేరటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఒక్క పిలుపు ప్రధాని ఇస్తే చాలు యుద్ధ రంగానికి తాము సైతం సిద్ధం అని పిలుపునిచ్చారు.

# మే 6న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



పాలకొండ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : తోటపల్లి కాలువ సమస్య పరిష్కారానికై మే 6వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి, పాలకొండ మండలం రైతు పెద్దల సమావేశంలో పిలుపునిచ్చారు. ఆదివారం 27వ తేదీ ఉదయం 11 గంటలకు పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక భాగంలో ఆంజనేయ గుడి ఆవరణలో జరిగిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు లక్ష ఎనభై వేల ఎకరాలు ఆయకట్టుకు సాగునీరు అందించాల్సి ఉండగా ,80000 ఎకరాలకి సాగునీరు అందడం లేదు. పాలకొండ మండలంలో 8 వ బ్రాంచ్ పరిధిలోసుమారు 20 గ్రామాలకు ఆయకట్ట రైతులకు కొన్ని సంవత్సరాల నుంచి సాగునీరు అందడం లేదు. అనేక సందర్భాలలో రైతులు విన్నవించుకున్నప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదు .డిసెంబర్ నుంచి పనులు ప్రారంభించి ఇప్పటికే పని పూర్తి చేస్తే జూన్ నెలకి సాగునీరు అందించవచ్చు . ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు .తోటపల్లి ప్రాజెక్టు పూర్తి అవ్వాలంటే 590 కోట్లు అవసరమని ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ, ప్రభుత్వం 47 కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించింది .ఉద్యోగులు మెయింటెనెన్స్ కి మాత్రమే డబ్బులు సరిపోతాయి కావున తోటపల్లి కాలువ పనులు ప్రారంభించే పరిస్థితి కనిపించడం లేదు.

రైతంగం సహనం కోల్పోయింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మే 6 వ తేదీ లోపు ప్రాజెక్టు పనులు పూర్తి చేయుటకు నిర్దిష్ట ప్రతిపాదనలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు మాట్లాడుతూ ,తోటపల్లి కాలువ సమస్య పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మే 6 వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని ,మే 6 వతేదీ ఉదయం 10 గంటలకు పాలకొండ దుర్గగుడి సెంటర్ కు రైతులందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యిద్దుబోయిన సింహాద్రి,కరణం అప్పారావు,బోను మంతుల సోమ శేఖర్, గంగుల శ్రీనివాసరావు, వెన్నపు చిన్న నారాయణరావు,మజ్జి చంటిబాబు,శాసపు మన్మధరావు,శాసపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ ఆంధ్రా పేరుతో మత్స్యకారులకు వైసీపీ ప్రభుత్వం మోసం: ఎమ్మెల్యే కిమిడి



చీపురుపల్లి ఏప్రిల్ 27 మేజర్ న్యూస్: ఫిష్ ఆంధ్రా పేరుతో మత్స్యకారులకు వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల్లో హామీ మేరకు మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగిందన్నారు. దీంతో 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరింది అని ఆయన పేర్కొన్నారు. మత్స్యకార గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయన్నారు. వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచామన్నారు. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గత ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పినా ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందన్నారు.2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చామని తెలిపారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తు కుటుంబాల్ని ఆదుకుంటున్నామన్నారు. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తు మత్స్యకారులకు భరోసాగా నిలిచామన్నారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయని చేపల ఎగుమతుల్లో రాష్ట్రం ముందువరుసలో ఉందని ఆయన వివరించారు. ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయని అందువలన మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది అని ఆయన పేర్కొన్నారు.

## విధేయత గల స్త్రీలు ఘనత పొందుతారు

### సైంట్ ఆండ్రూస్ లుదరన్ చర్చ్ ప్రతినిధి ఝాన్సీ రమణ



బొబ్బిలి,ఏప్రిల్ 27:మేజర్ న్యూస్: విధేయత,ఓర్పు, సహనం దైవ పట్ల విశ్వాసం భయ భక్తులు గల స్త్రీలు కుటుంబంతో పాటు సమాజంలో కూడా ఘనత పొందుతారని సైంట్ ఆండ్రూస్ లుదరన్ చర్చ్ ప్రతినిధి ఝాన్సీ రమణ అన్నారు.తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సంఘాల్లో పురాతన మైనది,5 రాష్ట్ర లలో విస్తరించి ఉన్న ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం ప్రతి సంవత్సరం ఈస్టర్ తరువాత వచ్చే మొదటి ఆదివారాన్ని స్త్రీల ఆదివారం గా నిర్వహిస్తారు. ఈ నేపద్యంలో బొబ్బిలి, మహారాణి పేటలో గల సైంట్ఆండ్రూస్ లూదరన్ చర్చ్ ప్యారిష్ మహిళా పాస్టర్ శారా వజ్రకుమారి ఆధ్వర్యంలో స్త్రీల ఆదివారాన్ని ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా దైవ ఆరాధనను చర్చ్ అదనపు డెలిగేట్ పి వి ఏ మెర్సీ బాయ్ నిర్వహించగా వాక్య భాగాలను దుర్గ, ప్రియాంక, రాజేశ్వరి లు చదివారు. వాక్య సందేశాలను ఝాన్సీ రమణ, శారా వజ్రకుమారిలు అందించారు. కానుకలను స్వాతి సేకరించారు. స్త్రీల ఆదివారం భాగస్వామ్య మైన స్త్రీలను చర్చ్ డెలిగేట్ జె సి రాజు పట్టు కండువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ, శారా లు సందేశాలను ఇస్తూ స్త్రీలు వివేకంతో ప్రవర్తించాలన్నారు. కుటుంబ సభ్యుల నమ్మకాన్ని పొందేలా ఉండాలన్నారు. కుటుంబ వ్యవస్థ అభివృద్ధి, పేరు ప్రతిష్టలు స్త్రీల ప్రవర్తన,ప్రవృత్తి పై ఉంటున్నదని అన్నారు. ఇంటా, బయట స్త్రీలు ఆదర్శవంతమైన, విశ్వాసానియమైన జీవితాన్నీ గడిపినప్పుడే దైవ కృప తోడుగా ఉంటున్నదని బోధించారు.ఈ కార్యక్రమం అంతటిని చర్చ్ డెలిగేట్ జె సి రాజు పర్యవేక్షించగా చర్చ్ పాస్టర్ రెవరెండ్ జాన్ విక్టర్ భక్తులందరికి ఆశీర్వచనములు అందించారు. ఈ కార్యక్రమం లో డేవిడ్ జె విక్టర్, శేఖర్, పి రాజు, రమణ మాస్టర్ లక్ష్మీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా గిరిజన వ్యక్తి మృతి



పాచిపెంట, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : మండలంలో మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామమైన తంగలాం పంచాయితీ పరిధిలో గల పూల గూడ గ్రామానికి చెందిన పోయి అప్పలస్వామి (55) సంవత్సరములు అనుమానస్పదంగా మృతి చెందినట్లు పాచిపెంట ఎస్ ఐ కె. వెంకట్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం మృతుడు అప్పలస్వామి ఈనెల 25వ తేదీన తంగలాం గ్రామానికి ఒక వివాహ కార్యక్రమానికి హాజరయ్యారని, ఆ కార్యక్రమంలో పక్క గ్రామమైన పనసలపాడు గ్రామానికి చెందిన పోయి రాజు కు పోయి అప్పలస్వామి కి గొడవ జరుగుతుండగా గ్రామస్తులు ఇద్దరూనీ విడిపించడం జరిగింది. అప్పటికి గొడవ సద్దుమణిగిన తరువాత వివాహం అనంతరం ఇంటికి రాత్రి బయలుదేరినట్లు తెలిసింది. రాత్రి ఇంటికి రాకపోవడంతో ఉదయాన్నే తంగలాం గ్రామానికి వెళుతుండగా తంగలాం గ్రామానికి పూల గూడ మధ్యలో తన భర్త శవమై కనిపించినట్లు పోలీసులకు ఈనెల 26న భార్య పోయి అప్పలమ్మ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తలిపారు. ఆ మేరకు సంఘటన స్థలాన్ని చేరుకొని శవ పంచనామా జరిపి పోస్ట్ మార్టం కొరకు సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసి ఆదివారం శవ పరీక్షలు నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో హోమం



ఆరిలోవ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 9 వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆదివారం హోమ పూజలలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నెలకు ఒకసారి అమావాస్య హోమం పూజలు జరిపిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## బొబ్బిలిలో ప్రజా సంకల్ప వేదిక



బొబ్బిలి, ఏప్రిల్ 27: మేజర్ న్యూస్: బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ఉదయం ప్రజా సంకల్ప వేదిక సంస్థ జిల్లా కమిటీల నియామకం జరిగింది. విజయనగరం జిల్లా మానవహక్కుల కమిటీ అధ్యక్షురాలు గోనా మానస అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ జి.భవ్యా రెడ్డి పాల్గొన్నారు. కాశ్మీర్ లో ఉగ్రదాడిలో మరణించిన వారికి సంఘీభావం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం, డీఎస్పీ భవ్యా రెడ్డి మాట్లాడుతూ, మానవహక్కుల ప్రాధాన్యతను గురించి వివరించి, సమాజ శ్రేయస్సుకై పనిచేస్తున్న ఈ సంస్థను అభినందించారు. ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు న్యాయవాది శ్రీ మదిరే రంగసాయి రెడ్డి గ, ఉత్తరాంధ్ర రీజినల్ ఇంచార్జ్ శ్రీ బంగార్రాజు, ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కు నరసింహమూర్తి, జనరల్ సెక్రటరీ మరియు మీడియా జర్నలిజం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నరేష్, విజయనగరం జిల్లా ఇంచార్జ్ శ్రీ బలగ ఆదిత్య, పాల్గొన్నారు.

## నేటి నుంచి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో ఈనెల సోమవారం నుంచి విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరమును నిర్వహించడం జరుగు తోందని మండల కేంద్రం శాఖ గ్రంథాలయము నిర్వాహకులు నల్ల మధు సూదనరావు తెలిపారు.ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.వేసవి శిక్షణ శిబిరంకు సంబంధించిన కాపీలను మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అంద జేయడంతో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆదివారం నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష , ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఉల్లిభద్రలో విద్యార్థులకు ఆటల పోటీలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 27,మేజర్ న్యూస్:** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం వేసవి సెలవులు ఇవ్వడంతో మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో విద్యార్థులకు ఆటలు పోటీలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు గ్రామం లోని బీసీ కాలనీలో ఉన్న శ్రీ జైసంతోషిమాత ఆలయ కమిటీ సభ్యులు ప్రకృతి వినోదానికి సంబంధించి క్రికెట్, తదితర ఆటల పోటీలను 14 సంవత్సరముల లోపు పిల్లలకు నిర్వహిస్తున్నారు.ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన టీములకు శ్రీ జై సంతోషిమాత ఆలయ కమిటీ సభ్యులు బహుమతులను అంద జేస్తున్నారు.ప్రస్తుత వేసవి సెలవుల్లో విద్యార్థులకు క్రీడల పట్ల మరింత ఆసక్తి కలిగించేందుకు క్రికెట్ తదితర ఆటలు పోటీలను నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

### మండల విద్యాశాఖ అధికారి అప్పలనాయుడు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 27,మేజర్ న్యూస్:** ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య పొందేందుకు ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు తెలిపారు. ఇందుకుగాను జిల్లా విద్యాశాఖ అధికారి ,అదనపు ప్రాజెక్ట్ కోఆర్డి నేటర్, సమగ్ర శిక్ష అధికారుల ఆదేశాలు ,సూచనల మేరకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. విద్యా హక్కు చట్టం 2009 , సెక్షన్ 12 (1) సి ప్రకారం 2025 - 2026 విద్యా సంవత్సరంకు గాను అర్హులైన విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు వివరాలు విద్యాశాఖ వెబ్ సైట్ లో పొందు పరచాలని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఆదివారం నుండి మే 15వ తేదీ దరఖాస్తులు చేసు కోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచనలు మేరకు తెలియ జేయడ మైందని ఆయన పేర్కొన్నారు. ఈనేపథ్యంలో జిల్లాలో గల ప్రతి ప్రైవేట్ పాఠశాలలతో పాటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఒకటవ తరగతిలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈమేరకు పాఠశాలల్లో ప్రవేశానికి మార్చి 31వ తేదీ నాటికి , రాష్ట్ర సిలబస్ పాఠశాలలో ప్రవేశానికి జూన్ ఒకటి నాటికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఐదేళ్లు నిండి ఉండాలని పేర్కొ న్నారు.మే16 నుండి 20 వ తేదీ వరకు ఆయా గ్రామ వార్డు సచివాలయాల్లో నమోదైన డేటా ప్రాప్తి మేరకు ప్రవేశానికి అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు పేర్కొన్నారు.అర్హులైన విద్యార్థుల వివరాలు మే 21వ తేదీ నుండి 24వ తేదీలో ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.ఈమేరకు అర్హులైన అర్హలైన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా ఎం ఈ ఓ అప్పలనాయుడు కోరారు.

## కలిసిన పూర్వ విద్యార్థులు



**పాలకొండ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాలలో 1988-91లో చదువుకున్న స్నేహితులంతా తిరిగి ఈరోజు ఆదివారం స్థానిక అయ్యప్ప శంకర్ కల్యాణ మండపంలో కలిశారు. వారంతా చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. వారంతా కలిసి బాధ్యతాయుతమైన ఉద్యోగులుగా, తల్లిదండ్రులుగా నైతిక విలువలతో అందరూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కష్టకాలం లో స్నేహితులకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు కొట్టిస రాజశేఖర్, బి.శివశంకర్ ప్రసాద్, జి. అప్పలనాయుడు, ఐ. ఆదినారాయణ, లలిత, శాంతి, కె. పొలినాయుడు, బాలమురలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. కళాశాలలో 1988-91 సంవత్సరంలో చదువు కొని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా స్థానిక అయ్యప్ప శంకర్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసు కున్న ప్రత్యేక కార్యక్రమంలో ఆదివారం కలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు చదువుకున్న రోజుల్లోని స్మృతులను గుర్తు చేసుకున్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన మాజీ మంత్రి రాజన్నదొర



**మక్కువ , ఏప్రిల్ 27, (మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలం , కోదు పెద్దవలస గ్రామంలో జరిగిన వివాహ శుభకార్యానికి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరతో పాటు మండల వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు, మావుడి శ్రీనువాసరావులు హాజరయ్యారు . మార్కొండపుట్టి గ్రామ పంచాయతీ పరిధిలో గల కోదుపెద్ద వలస గ్రామంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర సొంత బంధువులు వివాహ శుభ కార్యక్రమంనకు ఆదివారము నాడు మాజీ మంత్రి పీడిక రాజన్నదొరతో పాటు వైసీపీ శ్రేణులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ శుభ కార్యానికి మండలంలో గల వైసీపీ నాయకులు పలువురు హాజరయ్యారు.




## 1521 కొత్త జీవిత భాగస్వామి పెన్షన్లు మంజూరు

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** జిల్లాలో కొత్తగా 1,521 మంది వితంతువులకు జీవిత భాగస్వామి పింఛన్లు ( స్పౌజ్ పింఛన్లు ) మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 1వ తేదీ నుంచి 2024 అక్టోబర్ 31వ తేదీ మధ్య కాలంలో వితంతువులైన వారికి జీవిత భాగస్వామి పింఛన్లను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం జీ.ఓను విడుదల చేసిందని ఆదివారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జిల్లా అధికారులకు తెలిపారు. మంజూరైన కొత్త పింఛన్లను రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా మే 1వ తేదీ ఉదయం పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పేదల సేవలో భాగంగా జిల్లాలో 1,39,752 మందికి రూ.59.72 కోట్లు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. వీటికి అదనంగా 1,521 మంది వితంతువులకు జీవిత భాగస్వామి పింఛన్లు(స్పౌజ్ పింఛన్లు) పంపిణీ చేయాల్సి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. కావున మొత్తం పింఛన్లకు సరిపడా నిధులను ముందుగానే సిద్ధం చేసుకొని, మే 1వ తేదీ ఉదయం 10గం.ల్లోగా శత శాతం పింఛన్లు పంపిణీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేల్చిచెప్పారు.

### మంజూరైన కొత్త పింఛన్లు

బలిజిపేట మండలంలో 69 మందికి, భామినిలో 86, గరుగుబిల్లిలో 77, గుమ్మలక్ష్మీపురం 63, కొమరాడలో 66, జియ్యమ్మవలసలో 122, కురుపాంలో 51, మక్కువలో 131, పాచిపెంటలో 88, పాలకొండలో 77, పాలకొండ(అర్బన్)లో 47, పార్వతీపురం 126, పార్వతీపురం (అర్బన్)లో 60, సాలూరులో 75, సాలూరు (అర్బన్)లో 70, సీతంపేటలో 69, సీతానగరంలో 117, వీరఘట్టంలో 127 వెరశి మొత్తం 1,521 కొత్త పింఛన్లు మంజూరైనట్లు కలెక్టర్ వివరించారు. ఈ టెలీ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడీఓలు, తహశీల్దార్లు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో మారిన మత్స్యకారుల దశ: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ తిరిగిందని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి మత్స్యకారులకు విడుదల చేయడం జరిగిందని అన్నారు. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మత్స్యకార గ్రామాలకు టీడీపీకి అండగా నిలబడి, వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయమన్నారూ. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచామన్నారూ. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారూ.గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా? 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టింది. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టామని,రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నాము అన్నారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, నాయకులు పోలూరు శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# సాహిత్యం కళలను ప్రోత్సహిస్తాం: మజ్జి




**విజయనగరం టౌన్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** సాహిత్యం కళలకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తానని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. విజయనగరం కళలకు పుట్టినిల్లు అనీ ఆయన పేర్కొన్నారు. గురజాడ, ద్వారం, ఘంటసాల, సుశీల లాంటి ఉద్దండులు నడయాడిన ఈ నేల ఎంతో ప్రశస్తమైనదని కొనియాడారు. ప్రముఖ కవి గంటేడ గౌరి నాయుడు రాసిన పాడుదమా స్వేచ్ఛా గీతం పుస్తకాన్ని, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ సాహిత్యాన్ని కళలను భవిష్యత్ తరాలకి అందించాల్సిన బాధ్యత అందరీ పైనా ఉందన్నారు. తమవంతుగా వీటిని నిరంతరం ప్రోత్సహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇది కొనసాగుతుందని హామీ ఇచ్చారు. గంటేడ గౌర్నాయుడు రాసిన పుస్తకాన్ని జిల్లా పరిషత్ పాఠశాలల్లో, గ్రంథాలయాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు.

ఉత్తరాంధ్ర కవులు కళాకారులకు సముచిత గౌరవాన్ని కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సాహితీ స్రవంతి నిర్వాహకులు చీకటి దివాకర్, చంద్రికారాణి ఆధ్వర్యంలో వారి కుమారుడు రవితేజ, కోడలు వైష్ణవి మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వినూత్నంగా ఈ సాహితీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్, కవి డాక్టర్ డి వి జి శంకర్రావు, ప్రముఖ కవులు గంటేడ గౌర్నాయుడు, అట్టాడ అప్పలనాయుడు, ప్రముఖ వయోలిన్ విద్వాంసులు ద్వారం దుర్గాప్రసాదరావు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, మాజీ ఎమ్మెల్సీ ఎంవివిఎస్ శర్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ గేదెల సన్యాసమ్మ, పలువురు కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత

**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** ఈనెల 30న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వార్షిక చందనోత్సవం ఘనంగా జరగనుంది. ఉత్సవ ఏర్పాట్లను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న మంత్రికి ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. పండితులు వేదాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, వారి సౌకర్యాల కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, పెద్ద సంఖ్యలో బస్సులు అందుబాటులో ఉంటాయి అని తెలిపారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ఐదుగురు మంత్రులతో కూడిన బృందం సమీక్షించారన్నారు. అంతరాలయ దర్శనాలు ఉదయం ఆరు గంటలకు ముగిసేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఇటీవల ఎన్డీయే ప్రభుత్వ అధ్వర్యంలో జరిగిన అనేక ఆలయ ఉత్సవాల విజయవంతం నేపథ్యంలో ఈ ఉత్సవం పట్ల భక్తుల్లో విశ్వాసం పెరిగిందని, స్వామివారి నిజరూప



దర్శనానికి సుమారు రెండు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని హోం మంత్రి అనిత తెలిపారు.

## కలిసిన పూర్వ విద్యార్థులు



**సీతానగరం, 27 ఏప్రిల్ మేజర్ న్యూస్:** సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలలో 1996–2000లో చదువుకున్న స్నేహితులంతా తిరిగి ఆదివారం జోగంపేట రిసార్ట్లో కలిశారు. ఈ సందర్భంగా వారు చదువుకున్న రోజుల్లోని స్మృతులను గుర్తు చేసుకు న్నారు. వారంతా కలిసి బాధ్యతాయుతమైన ఉద్యోగులుగా, తల్లిదండ్రులుగా నైతిక విలువలతో అందరూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కష్టకాలం లో స్నేహితులకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు అనిల్. సంతోష్. సత్యం. సాగర్. ప్రసాద్. రాజేష్. రాధిక. త్రివేణి. సంధ్య. ప్రశాంతి. స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో విల్లూరి దంపతులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 27, మేజర్న్యూస్ :** టీడీపీ విశాఖ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి దంపతులు ఆదివారం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డాక్టర్ చక్రవర్తి, తిరుమల దేవి వివాహ 31వ వార్షికోత్సవం సందర్భంగా వార్డులోని సుమారు వందమంది పేద మహిళలకు చీరలు,పళ్ళు,రొట్టెలు పంపిణీ చేసారు. తమకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి చక్రవర్తి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు 31 వ వార్డు అధ్యక్షుడు సారిపిల్లి మహేష్, 41 వ వార్డు అధ్యక్షుడు అయితే మధుబాబు, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి వి ఎస్ కే వరప్రసాద్,బూత్ క్లస్టర్స్ గంద సత్య, సీనియర్ ఎన్టీఆర్ అభిమానులు దుక్కల మూర్తి,కనితి అప్పలాచారి,శరగడం కన్నారావు, 33వ వార్డు అధ్యక్షురాలు సింగంపల్లి మాధవి,పొట్లూరు మీనాక్షి, ఎల్ కనకదుర్గ, పి ఆదినారాయణ, గుర్బానీ భరత్, సిహెచ్ వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## బాడంగిలో 34 క్వింటాల ధాన్యం ఆరు గడ్డివాములు దగ్ధం



**బాడంగి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో బాడంగి గ్రామానికి చెందిన మరడాన చంద్రునాయుడు యొక్క రెండు గడ్డివాములు, మరడాన సింహాచలం కు చెందిన రెండు గడ్డివాములు 10 క్వింటాల దాన్యం, గొట్టాపు గోవిందం కు చెందిన రెండు గడ్డివాములు 20 క్వింటాల ధాన్యం, అంబటి తవిటినాయుడుకు చెందిన 4 క్వింటాల ధాన్యం అగ్నికి ఆహుతి అయ్యాయని అగ్నిమాపక అధికారి రామ సూర్యరావు తెలిపారు సంఘటన స్థలమునకు సకాలంలో అగ్నిమాపక సకటము అగ్నిమాపక సిబ్బందితో కలిసి తాను చేరుకుని మంటలను అదుపు చేసినట్లు ఆయన తెలిపారు

## మండలంలో 1100 మట్టి నమూనాల సేకరణ



**పాచిపెంట, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** మండలంలో 2025 ఖరీఫ్ సీజన్లో 1100 మట్టి నమూనా సేకరణ లక్ష్యంగా మట్టి నమూనాలు సేకరిస్తున్నామని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. పాంచాలి గ్రామంలో రైతులు చల్ల వెంకట్రావు మరియు యు చిన్నారావు క్షేత్రాలలో మట్టి నమూనాలను సేకరణలో పాల్గొన్నారు. ప్రతి రైతు మట్టి నమూనాల సేకరణకు ముందుకు రావాలని దగ్గరుండి తమ మట్టి నమూనాలను తీయించి గ్రామ వ్యవసాయ సహాయకునికి అందించాలని కోరారు. మట్టి నమూనాల విశ్లేషణ ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకుంటే డబ్బు ఆదా అవ్వడమే కాకుండా నేలలో పోషక సమతుల్యత ఏర్పడుతుందని, పోషక లభ్యత మధ్య పోటీ నివారించబడుతుందని కాబట్టి రైతుల తప్పనిసరిగా తమ మట్టి నమూనాలను దగ్గరుండి తీయించుకోవాలని తెలిపారు. కాంపోజిట్ మట్టి నమూనా సేకరణ : ఒక ఎకరం మడిలో నాలుగు ఐదు చోట్ల ఈ ఆకారపు గుంత తవ్వి అంచుల వెంబడి మట్టి సేకరించాలని దీని అంతటినీ కలిపి ఆరబెట్టి మెత్తని 250 గ్రాముల మట్టిని విశ్లేషణ కొరకు మట్టి విశ్లేషణ కేంద్రాలకు పంపించాలని తెలిపారు.

మట్టి నమూనా ఎలా సేకరించాలి: 1. నమూనాలను గట్ల అంచుల వెంబడి సేకరించకూడదు 2. పెంట కుప్పలు చెట్టు నీడల వద్ద 3. పైనున్న పంట వ్యర్థాలు తొలగించి వియాకారపు గుంత తవ్వి అంచుల వెంబడి సేకరించాలి 4. ఎరువులు వేసిన నెల రోజుల లోపు మట్టి నమూనాలు సేకరించకూడదు 5. ఒకే పొలంలో నాలుగైదు చోట్ల తీసిన మట్టిని కలిపి ఒక నమూనాగా చేయాలి 6. వేసవిలో పశువుల పెంట వెయ్యక ముందే మట్టి నమూనా సేకరించాలి మట్టి నమూనా విశ్లేషణ ఉపయోగాలు:

1. మట్టి నమూనాలను పంపించిన తర్వాత వచ్చిన విశ్లేషణ ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి 2. ఏ పంటకు ఎంత ఎరువు వాడాలో తెలుస్తుంది 3. నేలలో ఎరువుల అసమతుల్యత నివారించబడుతుంది 4. పంటకు కావలసిన అన్ని పోషకాలు సమపాలలో లభిస్తాయి 5. డబ్బు ఆదా అవుతుంది దిగుబడి పెరుగుతుంది 6. నేల స్వభావం దెబ్బ తినకుండా ఉంటుంది 7. ఏ పంటకు ఎంత ఎరువు వాడాలో నిర్దేశించబడుతుంది 8. నేలలో ఎరువుల మధ్య పోటీ నివారించబడుతుంది 9. ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది కాబట్టి రైతులందరూ మట్టి నమూనాలను సేకరించి గ్రామ వ్యవసాయ సహాయకులకు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ ఈదుబిల్లి శ్రీను, సి అర్ పి తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

# పురుషుల డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



శ్రీకాకుళం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయం వరిస్తుంది అని శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళా శాల లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వ ర్యంలో మెగా జాబ్ మేళా నిర్వ హించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కణితి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్య అతిదిగా శాసన సభ్యులు గొండు శంకర్ పాల్గొ న్నారు. దాదాపు 20 ప్రైవేట్ కంపె నీలు 1022 ఉద్యోగాల భర్తీకి పాల్గొన్నాయి. ఈ సందర్భంగా శాస నసభ్యులు గొండు శంకర్ మాట్లా డుతూ శ్రీకాకుళం నియోజక వర్గం లో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, కేంద్ర పౌర విమానయానా శాఖా మంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడు, వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్ననా యుడుయువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నారు అన్నారు. త్వరలోనే స్కిల్ డెవ లప్మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి నిన్న బుడగట్ల పాలెం లో జరిగిన సభలో హామీఇ చ్చార న్నారు. ఒక లక్ష్యంతో ముందుకు సాగి సాధిం చిన ఘనత కేంద్ర పౌర విమా నయానా శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్ట తరమైన పనికూడా విజయవంతం అవుతుందన్నారు. ఆ దిశగా ఉద్యోగం విషయంలో కూడా యువ తీ, యువకులు సీరియస్‌గా ముం దుకు సాగాలన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే కసి, తపన, లక్ష్యం ఉండాలని ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన కంటే ముం దు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. పనిచేసే కంపెనీకి మంచి పేరు తీసుకురావాలని అ న్నారు. కొంత కాలం కష్టపడితే మం చి భవిష్యత్ ఉంటుందన్నారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బాహ్య ప్రపం చాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాలు పెం పొందించుకుంటే మంచి అవ కాశాలు లభిస్తాయని సూచించారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సాయి కుమార్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరి గిందని, నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువతీ యువకులు హాజర య్యా రని, అందరూ కూడా ఈ జాబ్ మేళాలని సద్వినియోగపరచు కోవాలని తెలియజేశారు. అలాగే జాబ్ పొందిన వారు అవకాశాన్ని విడిచిపెట్టకుండా జాయిన్ అయి కష్టపడి పనిచేయమని అందరిని కోరి యున్నారు అలాగే ఈ మెగా జాబ్ మేళా నిర్వహణకు శాసన స భ్యులు అన్ని విధాలా సహక రించారన్నారు. పరిశ్రమాల నిర్మా ణానికి కొంతమంది వ్యతిరేకిస్తు న్నారన్నారు. ఇటువంటి చర్యలకు అందరం సంయుక్తంమై పరిశ్రమాల ఏర్పాటుకు సహకరించాలన్నారు. షిప్ భవన, ఫిష్ లేండింగ్ నిర్మా ణానికి అన్ని గిద్దాలా కృషి చేయడం జరుగుతుందన్నారు, ఈ మెగా జాబ్ మేళాలో జిల్లా తెలుగుయువత అధ్య క్షులు దాసునాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు మాధవరపు వెంకటేష్, సీనియర్ నాయకులు రమణ మాది గ, టిడిపి బిసి సెల్ పట్టణ అధ్య క్షులు ఉంగటి రమణమూర్తి, జిల్లా ఉపాధి అధికారిణి కె. సుధ, జిల్లా పౌర సంబంధాల అధికారి కె బాల మాన్ సింగ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో ప్రమాదం..



డుంబ్రిగుడ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠ శాల, సమీపంలో డుంబ్రిగుడ గ్రామ స్తులు నిత్యం నడిచే దారిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అతి దగ్గరగా ఉండ టంతో అటువైపు వెళ్లే బాటచా రులతోపాటు చిన్నారులు నిత్యం అదే దారి గుండా నడుస్తుం టారని దీంతో ఏ సమయంలో ఏం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురవు తున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న సమ యంలో వర్షాలు పడడం వల్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అతి దగ్గరగా ఉండడంతో విద్యుత్ ఎర్త్ అయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను వేరే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల
# పరిష్కారానికి ఒక వేదిక రచ్చబండ..

సర్పంచ్ సునీత..
గసభ లో ఘనంగా రచ్చబండ ప్రారంభం..



**డుంబ్రిగుడ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: -**

ప్రజా సమస్యలు పరిష్కారానికి ఒక వేదిక రచ్చబండ అని గసభ సర్పంచ్ సునీత అన్నారు. మండలంలోని గసభ పంచాయితీ లోగిలి గ్రామంలో సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా రచ్చబండ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి. సునీత మాట్లాడుతూ పంచాయితీ 15 ఆర్థిక సంఘం నిధులతో సుమారు రెండు గ్రామాలలో నాలుగు లక్షల వ్యయంతో నిర్మాణం చేసేమని చెప్పారు. రచ్చబండ నిర్మాణం చేయడంతో గ్రామానికి గౌరవం పెరిగిందని, ప్రజా సమస్యలు చర్చించుకోవడానికి, ఒక వేదిక అయిందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గసభ ఎంపీటీసీ వంతల. జమ్మ, సిపిఎం మండల నాయకులు పోతురాజు, ఉప సర్పంచ్ మహాదేవ్, మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు మెంబర్స్ సత్యనారాయణ, రాజ్ కుమార్, కృష్ణ, గోపాల్, పార్వతి, పీసా ఉపాధ్యక్ష, కార్యదర్శులు గోవింద్, కొత్త, రాజ్ కుమార్, టిడిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆనందపురం హైస్కూల్లో
# విద్యార్థులు శ్రమదానం



ఆనందపురం ఏప్రిల్27 మేజర్ న్యూస్: ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువత విద్యార్థులు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. పాఠశాలలో ఇటీవల కాలంలో మొక్కలు వేసి ఉండడంతో ప్రస్తుతం వేసవి సెలవుల దృశ్య పాఠశాలలకు సెలవులు కావడంతో మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పోసి సేవాభావాన్ని చాటుకున్నారు. పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు బి ముత్యాల నాయుడు స్థానికంగా నివాసం ఉంటూ ప్రతిరోజు పాఠశాలలో క్రీడామైదానములు పరిశీలించి స్థానిక విద్యార్థులు యూత్ తో మొక్కలను పెంచే విధంగా చర్యలు చేపడుతున్నారు ఇటీవల కాలంలో ఈ పాఠశాల పీఎం శ్రీ పథకానికి ఎంపిక రావడంతో పాఠశాలలోని క్రీడా మైదానం కిచెన్ గార్డెన్ ప్రధానోపాధ్యాయులు కేఆర్ కే పట్నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ చర వేగంగా పనులు చేపట్టారు అదే సమయంలో దాతల సహకారంతో సమకూర్చిన మొక్కలను పాఠశాల ఆవరణలో వేసి ప్రతిరోజు నీరు పెట్టేవారు ప్రస్తుతం పాఠశాలలు సెలవులు కావడంతోపాఠశాల వాచ్మెన్ అప్పారావు, మొక్కలు పెంచే బాధ్యత స్థానిక యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. నూతన షటిల్ కోర్టు ఏర్పాటు చేయడంతో దూళి ఎగరకుండా కోర్టు మొత్తం నీటితో తడిపి శ్రమదానం చేశారు. స్థానిక విద్యార్థులు కిలాని వెంకటేష్ కోనారి లోకేష్ కంచిబోయిన గోవర్ధన్, కొలగాని కార్తీక్స్థానిక యువకులు రొంగలి సత్యనారాయణ,బాల (నేపాల్), పెనుమత్స గణపతి, సంపంగి అనిల్ తదితరులు పైపు బకెట్లతో మొక్కలకు నీళ్లు పోసి సేవాభావాన్ని చాటుకున్నారు వీరి పనిని చూసి స్థానికులు వాకర్స్ అభినందించారు

## శ్రీ వెంకన్న ఉత్సవాల్ని
# సమష్టిగా విజయవంతం చేద్దాం



అరకులోయ,ఏప్రిల్ 27,మేజర్ న్యూస్

అరకులోయలో కొలువు దీరిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలను సమష్టిగా విజయవంతం చేద్దామని స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం,ఏపీ ఎస్ ఆర్ టి సి విజయనగరం రీజనల్ జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర,శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల కమిటీ చైర్మన్ సివేరి.బాలకృష్ణ,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్,పెదలబుడు మేజరు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు అన్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ఈ సందర్భంగా గిరిజన నాయకులు రేగం. మత్స్యలిం గం,ఎస్.దొన్నుదొర, కమిటీల చైర్మన్లు పెట్టెలి.దాసు బాబు,సివేరి.బాలకృష్ణ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో శ్రీ వెంకన్న కళ్యాణోత్సవాలను వచ్చేనెల8వ తేదీ నుంచి10వ తేదీ వరకు వరుసగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఉత్సవాలను జయప్రదం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు. శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నట్టు వారు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా పలు రకాల వినోదపు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మేరకు దాతలు ముందుకు వచ్చి విరాళాల రూపేణ ఆర్థిక సాయాన్ని అందించి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతానికి భిన్నంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని,ఈ ఉత్సవాలకు రాష్ట్ర మంత్రివర్యులు,స్థానిక ఎంపీ, ప్రభుత్వ ఉన్నతాది కారులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్టు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం, ఆర్టీసీ రీజనల్ జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర,ఆలయ కమిటీల చైర్మన్లు పెట్టెలి.దాసు బాబు,ఎస్.బాలకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాల కమిటీ,శ్రీ వెంకన్న ఆల య అభివృద్ధి కమిటీ నిర్వాహకులు,వర్ధకులు, ప్రభుత్వ గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:**

నగర పరిధి పెద్ద మార్కెట్ వద్ద శ్రీరామనవమి సందర్భంగా వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను భక్తులకు వడ్డించి తాను స్వీకరించారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రెసిడెంట్ కోరాడ హర గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## కె.కె రాజుకి శుభాకాంక్షలు
# తెలియజేసిన వైసీపీ శ్రేణులు



అక్కయ్యపాలెం ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన కె.కె రాజు ని సీతమ్మధారలో గల క్యాంప్ కార్యాలయంలో నగరంలో పలువురు వైసీపీ నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో 24వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, మాజీ రాష్ట్ర కళింగ కోమటి చైర్మన్ సూరిబాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆల్ఫా కృష్ణ, మాజీ డీసీసీబీ చైర్మన్ పల్లా చినతల్లి, మాజీ డైరెక్టర్ ప్రసాద్, పార్టీ నార్త్ ఎస్టి సెల్ ప్రెసిడెంట్ సతీష్ మరియు వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సేవే పరమావధిగా ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్

- పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు.
- ప్రజా ఆత్మసంతృప్తే సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి.
- ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్.




నరసన్నపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:కీర్తి శేషులు మార్పు ఈశ్వరరావు ఈశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నరసన్నపేట పాతబస్టాండ్ శివాలయం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్. మండుతున్న వేసవి దృష్ట్యా చల్లని మజ్జిగతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నడుము బిగించి, గత నాలుగేళ్లుగా చలివేంద్రాన్ని నిర్వహిస్తూ ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు వేసవి నుండి ఉపశమనం కలిగిస్తుంది ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్. సేవే పరమావధిగా విభిన్న సేవా కార్యక్రమాలతో గత కొన్నేళ్లుగా తమదైన శైలిలో ముందుకు సాగుతున్న మార్పు విజయకుమార్ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగుతుంది. సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందుతూ, తనకున్న దాంట్లో పదిమందికి పంచే దాతృత్వంతో, సేవ దృక్పథాన్ని అలవర్చుకొని, తనతో పాటు ఇంకొంత మందిని ప్రేరేపించి వారి ద్వారా సేవా కార్యక్రమాల నిర్వహణకు ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విజయ్ కుమార్ కొనసాగించడం స్థానికులకు సంతోషాన్ని కలిగిస్తుంది. నరసన్నపేట పట్టణంలో విభిన్న సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ కుమార్ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో, ఆశీస్సులతో ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని, మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగేందుకు కార్యాచరణతో సిద్ధంగా ఉన్నామని, కుల మతాలకు అతీతంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలకు ప్రజలందరి సహకారము కావాలని, ఎవరైనా ఎటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించే సేవల నుండి ప్రజలు పొంది ఆనందాన్ని చూసినప్పుడు ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఆ ప్రజాస్పందనే నేటి ఈ సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణమ నాయుడు, వేద పండితులు జగదీశ్వర్ శర్మ, కాళింగ అసోసియేషన్ ప్రతినిధులు, ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మే 7 నుండి బ్రహ్మాండనాయకునికి బ్రహ్మోత్సవాలు..



నరసన్నపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు సారథ్యంలో, ఇప్పిలి శ్రీనివాసాచార్యులు బ్రహ్మత్వంలో మే 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు అంగరంగ వైభవంగా శ్రీనివాసులు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఆగమ శాస్త్రాను సారము ప్రతిరోజు సుప్రభాత సేవ, తిరువారాధన, మంగళ శాసనం, నవ కలశ స్నపనం, విశేషహోమములు, తిరువీధి, హారతి వివిధ వాహన సేవలు నిర్వహించనున్నారు. 8వ తేదీన హంస వాహన సేవ, 9వ తేదీన శాషవాహనం సేవ, 10వ తేదీన అశ్వవాహన సేవ, 11వ తేదీన హనుమంతు వాహన సేవ, 12వ తేదీన గరుడ వాహన సేవ, 13వ తేదీన సింహ వాహన సేవ, 14వ తేదీన చంద్రప్రభ వాహన సేవ, 15వ తేదీన గజవాహన సేవ, 16వ తేదీన సూర్యప్రభ వాహన సేవ నిర్వహిస్తారు. 16వ తేదీ శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి, సీతారాములు, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. 17వ తేదీన శనివారం శ్రీ పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవ మహోత్సవ సారథులు జోస్యుల జగన్నాథ శర్మ మావుదూరు జగదీష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తులు విశేష పూజలు నిర్వహించుకునేందుకు, స్వామివారి కల్యాణోత్సవాల్లో పాల్గొనేందుకు అవసరమగు వివరాలు కోసం ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు (6300615954 ) సంప్రదించగలరు.

## సూర్యనారాయణుడికి కిరణ స్పర్శ...



నరసన్నపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని ఉషా పద్మనీచాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రాత:కాల సమయంలో సూర్యనారాయణ స్వామిని తాకిన సూర్యకిరణాలు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అక్కడికి చేరుకుని సూర్యకిరణా స్పర్శ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి ఉత్సవమూర్తిని సూర్యకిరణాల స్పర్శ చేయడం, దానిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు.

## ముగిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి రాష్ట్ర పండగ మహోత్సవాలు.



అనకాపల్లి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లిలో గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్త అమావాస్య, రాష్ట్ర పండగ మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ఆదివారం నెల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా చుట్టుపక్కల నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాలు నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ చర్యలు తీసుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, పండగ ప్రత్యేక అధికారిని కె శోభారాణి, ఆలయ ధర్మకర్తలు సూరేసతీష్, దాడి రవికుమార్ పాలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కూటమి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై కుక్కలు దాడి



టెక్కలి మేజర్ న్యూస్:27 మేజరు పంచాయతీ పరిధిలోని ఆదిఆంధ్రావీధికి చెందిన కె.తన్విక్ సాయి అనే ఐదేళ్ల చిన్నారి బాలుడుపై ఆదివారం సాయంత్రం వీధికుక్కలు దాడిచేసి గాయపరిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇంటి బయట ఆడుకుంటున్న సమయంలో ఒక్కసారిగా వీధికుక్కలు చిన్నారిపై దాడిచేయడంతో గాయపడ్డాడు. బాలుడిని చికిత్స నిమిత్తం చిన్నారిని టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. టెక్కలిలో వీధికుక్కలు బెడద అధికంగా ఉందని స్థానికులు అంటున్నారు.

# ఎరుపెక్కిన కాశ్మీరం..



నరసన్నపేట ఏప్రిల్ 27:కాశ్మీరులోయలో రక్తపుటేరులు ఎరుపెక్కిన భూతలస్వర్గపు దారులు మతమౌఢ్యానికి బలైన అమాయక పౌరులు మారేదెప్పుడో ఉగ్రవాదుల తీరులు పురుష హిందూ పర్యాటకులే లక్ష్యంగా అందాల బైసారన్ లోయ సాక్ష్యంగా కిరాతకమైన దాడిలో భాగంగాప్రాణాలు కోల్పోయారెందరో ఉన్నపళంగా తెగిపడ్డాయి శాంతికపోతపు రెక్కలు కాశ్మీర్ చిత్రపటంపై చిందె రక్తపు చుక్కలు పెరికేస్తే కూకటివేళ్లతో ఉగ్రవాద మొక్కలు మతోన్మాద పర్వతాలు కావా వేయి ప్రక్కలు ప్రజ్వరిల్లుతుంటే మత మౌఢ్యం గట్టిపడదా వైషమ్యాల కుడ్యం ఎపుడు పోతుందో ఉగ్రవాద జాడ్యం అపుడే కదా సేవించేది ఆనంద వీడ్యం..

# గ్రానైట్ కార్మికుడు మృతి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: మండలం పెద్దబమ్మిడి గ్రామ సమీపంలో గల సాయిరాం గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు అస్సాం రాష్ట్రం, బొంగైగోన్ జిల్లా, గురునానక్ నగర్‌కు చెందిన కాశీరాయ్ (34) పరిశ్రమకు సంబంధించిన రీసైక్లింగ్ నీటి కుండిలో పడి మృతి చెందాడు. మృతుడు రాయ్ ఈ పరిసర ప్రాంతాల్లో అనేక పరిశ్రమలో పనిచేసి మానేశాడని, చివరకు సాయిరాం గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడుగా పని చేస్తున్నాడు. అయితే మృతుడు రాయ్ రెండురోజులుగా పనికి రాకపోవడంతో తన స్వగ్రామానికి వెళ్ళి ఉంటాడని భావించామని గ్రానైట్ యాజమాన్యం, తోటి కూలీలు తెలిపారు. అయితే నిత్యం మద్యం సేవిస్తున్న రాయ్ ఆదివారం తెల్లవారే సరికి కంపెనీకి చెందిన 10 అడుగుల లోతుగల రీసైక్లింగ్ నీటి కుండిలో శవమై తేలిఉన్నాడని తోటి కూలీలు పోలీసులకు ఇచ్చిన పిర్యాదుతో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు.

# 45ఏళ్లు దాటిన మహిళా వర్కింగ్ జర్నలిస్టులకూ పెన్షన్ పథకం వర్తింపు

**-ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు**



(విశాఖపట్నం ఏప్రిల్ 27మేజర్ న్యూస్: విశాఖజిల్లాలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ నుంచి 60ఏళ్లు దాటిన వర్కింగ్ జర్నలిస్టులకు అందించే పెన్షన్ పథకం.. ఇపుడు 45 నిండిన మహిళా జర్నలిస్టులకు కూడా వర్తింప చేయడానికి నిర్ణయం తీసుకున్నామని.. అర్హులైన మహిళా జర్నలిస్టులు పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చునని ఉపకార్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత డా. కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, జర్నలిస్టుల తోపాటు, మహిళా జర్నలిస్టులకు కూడా చేయూత అందించాలనే సంకల్పంతో మహిళలకు కూడా పెన్షన్ పథకాన్ని వర్తింపచేస్తున్నామన్నారు. 45 దాటిన వర్కింగ్ జర్నలిస్టులకు తమవంతుగా నెలకి రూ.4వేలు పెన్షన్ అందించనున్నామన్నారు. దానికోసం అర్హులైన మహిళా జర్నలిస్టులు వారి యొక్క వివరాలను విశాఖలోని ఆరిలోవ, టిబిసీ పాయింట్ దగ్గర్లోని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. మహిళా జర్నలిస్టులు ఖచ్చితంగా మీడియాలో పనిచేస్తూ ఉండాలని, వారి వయస్సుని తెలియజేసే గుర్తింపు కార్డును, జర్నలిస్టుగా ఏ సంస్థలో పనిచేస్తున్నారో సదరు సంస్థయొక్క గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, కుటుంబ సభ్యులకు చెందిన ఆధార్ కార్డులు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో ట్రస్టు కార్యాలయంలో సంబంధిత దరఖాస్తును నింపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. దరఖాస్తులు వచ్చిన తరువాత కమిటీ వాటిని పరిశీలించి పథకానికి ఎంపిక చేస్తుందన్నారు. మీడియాలో జర్నలిస్టులతోపాటు మహిళలు కూడా విశేషంగా రాణిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి ఈ పథకం ప్రవేశపెట్టినట్టు ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. బాహ్య ప్రపంచంలో ఎప్పుడు ఎక్కడ ఏం జరిగినా దానిని క్షణాల్లో ప్రజలకు సమాచారం చేరవేసేది ఒక్క జర్నలిస్టులు మాత్రమేనని.. వారు పనిచేయకపోతే సమాజంలో ఏం జరుగుతోందో ఎవరికీ ఏమీ తెలియదన్నారు. జర్నలిస్టులు, మీడియా పాత్ర చాలా విలువైనదని.. వారు ప్రజలకు , ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. సొసైటీలో నాల్గవ మూలస్తంబంగా వున్న జర్నలిస్టులకు తమవంతు సహయారం అందించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. విశాఖజిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు, ప్రభుత్వం, అన్ని వర్గాల ప్రజల కోసం అహర్నిసలు పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులను ప్రోత్సహించడానికి పలు సంస్థలు, కంపెనీలు, ప్రజాప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకి రావాలని ఆయన కోరారు. అన్ని విషయాలను, ప్రత్యేకంగా వార్తలు ఏరికోరి ప్రజలకు నిరంతరం అందించే జర్నలిస్టులను చేయూత అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందనే విషయన్నా గుర్తించాలన్నారు. మీడియా అన్నా.. అందులో పనిచేసే జర్నలిస్టులన్నా తనకు అమితమైన గౌరవమని.. వారికోసం తాను ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ నుంచే చేపట్టే కార్యక్రమాల్లో అగ్రభాగం ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాల పర్యవేక్షణ, దరఖాస్తుల పరిశీలనకు ప్రధాన సలహాదారుగా వెల్లం వీరాభిమన్యుదు(ఎవర్ గ్రీన్ స్టార్స్ 7989583068), కమిటి అధ్యక్షుడిగా పి.బాలభాను( ఈరోజు బాలు 9490280270, 9390280270), కార్యదర్శిగా అర్జున కుమార్(కెటివి 8555054934)లు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ట్రస్టు ప్రతినిధులుగా సుధీర్, నాగు, అరుణలు ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటారని డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. మహిళా వర్కింగ్ జర్నలిస్టులకు కోసం ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పెన్షన్ పథకాన్ని విశాఖ మీడియాలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు సంపూర్ణ సంక్షేమమే లక్ష్యంగా ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు వివరించారు.

# తాకాశి వీధిలో వైభవంగా గంధం అమావాస్య



అనకాపల్లి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: పట్టణంలోని తాకాశి వీధిలో సుమారుగా 2016 సంవత్సరాల చరిత్ర కల్గిన, పుట్టలో స్వయంభూగా వెలసిన శ్రీ నూకంభిక అమ్మవారు గంధం అమావాస్య సందర్భంగా ఆదివారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకి అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి భారీ అన్న సమారాధాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాసి రాజేష్, ఆలయ వేవస్థాపక ధర్మకర్త తాకాశి కన్నబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాసి కిషోర్, తాకాశి వీధి పంచాయతీ పెద్దలు, ఉత్సవ కమిటీ, సభ్యులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, పాల్గొన్నారు. తాకాశి కొండల రావు, తాకాశి సూర్యారావు, బేతి ఈశ్వరరావు, బోయిన వరహాలు, తాడి రామకృష్ణ, గంగుపాం మహేష్ దోర, తాకాశి సత్యం దోర, తాకాశి నాగేష్, తాకాశి విశ్వేశ్వరావు, అదట రమణ బాబు, పలక చంటి, దొండ రామారావు, తాకాశి కిషోర్, తాకాశి నరేష్, తాకాశి అనిల్, కారుకొండి కన్నా, పల్లెల సురేష్, బలిరెడ్డి సత్య, చింతల నవీన్, బుర్ర అశోక్, బుగత అశోక్, తాకాశి వీధి ప్రజలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను శిక్షించాలని నిరసన

టెక్కలి మేజర్ న్యూస్:27 పాకిస్థాన్ ఉగ్రవాదులను శిక్షించాలంటూ టెక్కలి ఆది ఆంధ్ర వీధి స్థానికులు ఆదివారం రాత్రి ఆది ఆంధ్ర వీధి నుండి ఇంద్రగాంధీ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. 28 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా హతమార్చిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. మృతులు ఆత్మలకు శాంతి చేకూరాలని నివాళిలర్పించారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ సంఘ నాయకులు, వీధి పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# ఆలయం పున ప్రతిష్ఠ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**పద్మనాభం, ఏప్రిల్ 27మేజర్ న్యూస్:** శ్రీ అనంతపద్మనాభ స్వామి కొండపై ఉన్న దేవాలయంలో కొన ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయం ఈవో నానాజీ బాబు పలువురు భక్తులను కోరారు. ఈ సందర్భంగా కుంతీ మాధవ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతపద్మనాభ స్వామి వారి కొండ శిఖరం పై స్వామివారి ఆలయం పనులు పూర్తి కావడంతో స్వామివారిని ఆలయంలో పున ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించడానికి అందరు సహకారం అందించాలని ఈ కార్యక్రమం మే నెల 5 నుండి తొమ్మిదవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల నుండి ఎంతో కొంత ఆర్థిక సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, మాజీ జడ్పిటిసి కె దామోదర్ రావు, కృష్ణాపురం పద్మనాభం గ్రామాలకు చెందిన భక్తులు ఎస్ నారాయణరావు, ఆర్ సన్యాసిరావు, కె లక్ష్మీ నాయుడు, గుర్రపు ప్రసాదు, రిటైర్డ్ టీచర్ బి సన్యాసినాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** మండలం యలమంచిలి గ్రామానికి చెందిన బంధావు ఆనందరావు (35) పురుగుల మందు త్రాగి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే రెండు రోజుల క్రితం మద్యం త్రాగవద్దుయని ఆనందరావు భార్య తేజావతి మందలించడంతో గొడవ పడి పరుగులమందు త్రాగాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు హుటహుటీనా స్థానిక సామాజిక అసుప్రతికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఇక్కడ వైద్యులు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆనందరావు ఆదివారం మృతి చెందాడు. కుటుంబసభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుడుకు భార్య తేజావతితో పాటు కుమార్తెలు నాగమణి, మీనా, కుమారుడు భవాని ప్రసాద్‌లు ఉన్నారు.

### విశ్వహిందు పరిషత్తు

# ఆధ్వర్యంలో కొవ్వొత్తులు ర్యాలీ



**ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఆదివారం సాయంత్రం అంబేద్కర్ జంక్షన్ నుండి ఇంద్ర గాంధీ జంక్షన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ విశ్వహిందు పరిషత్తు,సైనికుల సంఘం, వివిధ సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి యోగ మాస్టర్ జి చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు గోనప సోమేశ్వరరావు, యోగ సభ్యులు, ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.